
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 308, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 11 - ఫిబ్రవరి - 2027 , వెల రూ.5/-



## ఢిల్లీలో సీఎం చంద్రబాబు.. ఏపీ ప్రాజెక్టులపై కేంద్ర జలశక్తి మంత్రితో కీలక భేటీ

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు సమావేశం
- పోలవరం ప్రాజెక్టుకు నిధులు, అనుమతులపై ప్రధానంగా చర్చ
- అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారానికి చొరవ చూపాలని వినతి
- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు సాయం అందించాలి
- ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుపై ఏపీ అభ్యంతరాలను వినిపించిన చంద్రబాబు

అమరావతి: సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక జలవనరుల అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించారు. మంగళవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో ఆయన సమావేశమై, రాష్ట్రంలోని పలు సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్తు, తాగునీటి భద్రతకు ఈ ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమని ఆయన కేంద్ర మంత్రికి సవివరంగా మిగతా.. 2లో

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి



- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా

2లో

## రూ.3.25 లక్షల కోట్ల మెగా డీల్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్!

వాయుసేనకు 114 కొత్త రఫేల్స్...

- భారత వాయుసేన కోసం 114 రఫేల్ జెట్ల కొనుగోలుకు రంగం సిద్ధం
- రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందానికి త్వరలో రక్షణ శాఖ ఆమోదం



2లో

హైదరాబాద్: భారత వాయుసేన అమ్ములపొదిని మరింత పదును పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంఆర్ఎఫ్ఏ) కార్యక్రమంలో

# కల్వకుంట్ల కవిత సమస్య వారి అంతర్గత కుటుంబ సమస్య

### ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుకెళ్లడానికి కేటీఆర్, హరీశ్ పోటీ పడుతున్నారు

- ★ పలు రాష్ట్రాల్లోని రాజకీయ కుటుంబాల్లో సమస్యలుంటే వాటన్నింటికీ నేను బాధ్యుడినా
- ★ జన గణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన
- ★ జమిలి ఎన్నికలు, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది
- ★ 2029లో అసెంబ్లీ ఎన్నికలు!
- ★ 2028 అక్టోబర్‌లో జరిగే అవకాశం లేదు
- ★ ప్రోరేటాతో లోక్‌సభ స్థానాలు పెంచితే అన్యాయమే..
- ★ ప్రస్తుతం ఉన్న మాదిరిగానే సీట్ల పెంపు ఉండాలి తప్ప మార్చకూడదు



హైదరాబాద్: కల్వకుంట్ల కవిత సమస్య వారి అంతర్గత కుటుంబ సమస్య అని సీఎం వ్యాఖ్యానించారు. కవిత వెనుక తానున్నానన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పలు రాష్ట్రాల్లోని రాజకీయ కుటుంబాల్లో సమస్యలుంటే వాటన్నింటికీ నేను బాధ్యుడినా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నంతవరకు కవిత, అందరూ కలిసే ఉన్నారుగా అని వ్యాఖ్యానించారు. మిగతా.. 2లో

## కేంద్ర సహకారంతో వ్యవసాయాన్ని మరో స్థాయికి తీసుకెళతాం



2లో

- వ్యవసాయాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు సలహాలు కోరానన్న సీఎం
- దేశ వ్యవసాయ జీడీపీలో ఏపీ వాటా దాదాపు 10 శాతం అని వెల్లడి
- ఏపీ అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కేంద్రమంత్రి ఆదేశం
- చంద్రబాబు నాయకత్వంలో ఏపీ హార్టికల్చర్ హబ్‌గా మారిందన్న శివరాజ్ సింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని మరో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్రం మార్గనిర్దేశం చేయాలని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర వ్యవసాయ, మిగతా.. 2లో

## కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేసిన అసోం సీఎం



2లో

- హిమంత, ఆయన కుటుంబం 12 వందల ఎకరాల భూమిని ఆక్రమించారన్న కాంగ్రెస్ నేతలు
- తన పరువుకు భంగం కలిగించే ఆరోపణలు చేశారన్న హిమంత

## నక్సలిజంతో ఏ సమాజమూ బాగుపడలేదు

- మిగిలిన మావోయిస్టులూ లొంగిపోవాలి
- నక్సలిజాన్ని మార్చి 31 నాటికి దేశం నుంచి పూర్తిగా తుడిచిపెట్టేస్తాం
- వారికి గౌరవప్రదమైన పునరావాసం కల్పిస్తాం
- కాదని ఇంకా ఆయుధాలతో విధ్వంసం సృష్టిస్తామంటే మాత్రం తాము ఆయుధాలతోనే గట్టిగా బదులిస్తాం



జగదల్‌పుర్ (ఛత్తీస్‌గఢ్): నక్సలిజం వల్ల ఏ సమాజం బాగుపడలేదని, అది ఉన్న చోటల్లా విధ్వంసమే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజాన్ని మార్చి 31 నాటికి దేశం నుంచి పూర్తిగా తుడిచిపెట్టేస్తామని మిగతా.. 2లో

## మహదేవప్పది ఆత్మహత్య కాదు... కాంగ్రెస్ చేసిన హత్య



- మక్తల్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు వచ్చాయన్న సంజయ్
- బీజేపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్న కేంద్ర మంత్రి

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలన్నీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. మహదేవప్ప ఆత్మహత్యపై మిగతా.. 2లో

## అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉంది

### ఆ భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం

- ★ చంద్రబాబు ప్రభుత్వం జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు చెబుతోంది
- ★ 11.75 శాతం వృద్ధి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది



తాడేపల్లి: చంద్రబాబు ప్రభుత్వంలో పబ్లిసిటీ ఎక్కువ, పనితీరు తక్కువ అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. చంద్రబాబు తప్పుడు లెక్కలపై వైఎస్ జగన్ ఫైరయ్యారు. రాష్ట్రంలో పన్నుల రాబడి, ఆర్థిక స్థితిగతులపై మిగతా.. 2లో

# ఏపీలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయండి

### దిల్లీ పర్యటనలో భాగంగా అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ

- ➢ బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలి
- ➢ రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలి
- ➢ దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి



దిల్లీ: బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను మిగతా.. 2లో



2లో

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

- రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా వేదనకు గురి చేయడం సరికాదన్న బండి సంజయ్
- ప్రభుత్వం కారణంగా 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృత్యు ఒడికి చేరుకున్నారని ఆవేదన
- హైదరాబాద్ నడిబొడ్డున ఆందోళన, దీక్ష చేస్తామని హెచ్చరిక

## 'అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు ఎందుకు డిమాండ్ చేయరు?'



- కృష్ణా నది జలాలను ఆంధ్రప్రదేశ్ అప్పనంగా తీసుకొని పోతుంది
- రేవంత్‌రెడ్డి జూబ్లిహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని కళ్లప్పగించి చూస్తున్నాడు
- కృష్ణా జలాల 664 టీఎంసీలను , 80 శాతం ఆంధ్రప్రదేశ్ వాడుకుంది
- రాష్ట్ర హక్కులను సీఎం రేవంత్‌రెడ్డి కాపాడాలని, ఈఎన్‌సీ పోస్టుల భర్తీపై సైతం సర్కార్ నిర్లక్ష్యంగా ఉంది

హైదరాబాద్: కృష్ణా నది జలాలను ఆంధ్రప్రదేశ్ అప్పనంగా తీసుకొని పోతుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని కళ్లప్పగించి చూస్తున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. (మంగళవారం, ఫిబ్రవరి 10వ తేదీ) తెలంగాణ భవన్ నుంచి మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. కృష్ణా జలాల 664 టీఎంసీలను , 80 శాతం ఆంధ్రప్రదేశ్ వాడుకుందని తెలంగాణ ఈఎన్‌సీ.. కేఆర్ఎంబీకి లేఖ రాశారని, మరి ఏపీ ప్రభుత్వం మిగతా.. 2లో

## తమిళనాట మళ్లీ 'చిన్నమ్మ' సందడి..
# జయలలిత జయంతినాడు కీలక ప్రకటన

తమిళనాడు : తమిళనాడు రాజకీయాల్లో తన ప్రాబల్యాన్ని మరోసారి నిరూపించుకునేందుకు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ సిద్ధమవుతున్నారు. 2026లో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో తన అభ్యర్థులను బరిలోకి దింపాలని ఆమె నిర్ణయించారు. తమిళ రాజకీయాల్లో కొన్నేళ్లుగా ప్రాధాన్యం కోల్పోయిన ఆమె ఈ చర్య ద్వారా తిరిగి క్రియాశీలక శక్తిగా ఎదగాలని ప్రయత్నిస్తున్నారు. శశికళ వర్గీయుల సమాచారం ప్రకారం ముఖ్యంగా దక్షిణ జిల్లాలు, తేవర్ సామాజికవర్గం బలంగా ఉన్న ప్రాంతాల్లో తన పట్టును పరీక్షించుకోవాలని ఆమె భావిస్తున్నారు. తన సోదరుడు వి.కె. దివాకరన్ 2018లో స్థాపించిన 'అన్నా ద్రావిడర్ కళగం' పార్టీ తరపున ఈ అభ్యర్థులు పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందులో భాగంగా ఫిబ్రవరి రెండో వారంలో కళ్లకురిచ్చి జిల్లాలో ఓ బహిరంగ సభను నిర్వహించి, కార్యకర్తలను సమీకరించాలని యోచిస్తున్నారు. తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై జయలలిత జయంతి అయిన ఫిబ్రవరి 24న శశికళ అధికారిక ప్రకటన చేయనున్నారు. జయలలిత వారసత్వాన్ని గుర్తుచేస్తూ అన్నాడీఎంకే క్యాడర్‌ను ఆకట్టుకునేందుకే ఈ తేదీని ఎంచుకున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. జయలలిత మరణానంతరం అన్నాడీఎంకే తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శశికళ, ఆస్తుల కేసులో జైలుకు వెళ్లడంతో పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆమెను తిరిగి పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి అప్పట్లో స్పష్టం చేశారు. అటు మేనల్లుడు టీటీవీ దినకరన్‌తోనూ ఆమెకు సత్సంబంధాలు లేవు. అన్నాడీఎంకే లేదా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏతో పొత్తు ప్రయత్నాలు విఫలం కావడంతో, సొంతంగా బరిలోకి దిగి తన బలాన్ని తేల్చుకోవాలని శశికళ నిర్ణయించుకున్నారు.

## పాకిస్థాన్‌లో తీవ్ర ఉద్యోగ సంక్షోభం..
# 21 ఏళ్ల గరిష్ఠానికి నిరుద్యోగం!

ఢిల్లీ: పాకిస్థాన్ ప్రభుత్వం తాము దేశంలో ఆర్థిక స్థిరత్వం సాధించామని గొప్పగా చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయి వాస్తవాలు పూర్తి భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయికి చేరింది. లక్షలాది మంది పాకిస్థానీలకు ప్రభుత్వం చెబుతున్న 'ఆర్థిక స్థిరత్వం' అనేది ఉపాధినివ్వని ఓ పనికిరాని మాటగానే మిగిలిపోయిందని పాకిస్థానీ మీడియా కథనం ఒకటి వెల్లడించింది. 'ది న్యూస్ ఇంటర్నేషనల్' పత్రిక కథనం ప్రకారం.. 2025 లేబర్ ఫోర్స్ సర్వే భయంకరమైన వాస్తవాలను బయటపెట్టింది. దేశంలో నిరుద్యోగిత రేటు 7.1 శాతానికి పెరిగింది. ఇది గడిచిన 21 ఏళ్లలో అత్యధికం. ఈ గణాంకాలు ప్రభుత్వ విజయవాదానికి కళ్లెం వేస్తున్నప్పటికీ, అధికారిక ప్రకటనల్లో దీని ప్రస్తావనే లేకుండా పోయింది. ఉద్యోగాలు దొరక్క ప్రజలు పడుతున్న ఇబ్బందులు, నిత్యావసరాలు తగ్గించుకుంటున్న కుటుంబాలు, అవకాశాల్లేక ఆశలు కోల్పోతున్న యువత రూపంలో ఈ సంక్షోభం ప్రతిరోజూ కనిపిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రాబోయే పదేళ్లలో 3 కోట్ల ఉద్యోగాలను సృష్టించాల్సి ఉంటుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చేసిన హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది. ఏటా దాదాపు 30 లక్షల మంది యువత ఉద్యోగ మార్కెట్లోకి ప్రవేశిస్తున్న తరుణంలో వారికి ఉపాధి కల్పించడం ప్రభుత్వానికి పెను సవాలుగా మారింది. ఈ సంక్షోభానికి నిదర్శనంగా, 2025లో రికార్డు స్థాయిలో దాదాపు 4,000 మంది డాక్టర్లు దేశం విడిచి వెళ్లిపోయారు. వృత్తిపరమైన గౌరవం, ఆర్థిక భద్రత లేకపోవడమే ఇందుకు కారణం. ఉద్యోగాల కల్పన కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడటం కూడా సమస్యను జటిలం చేస్తోంది. ఫ్యాక్టరీలు మూతపడుతుండటం, తయారీదారులు విదేశాలకు తరలిపోతుండటంతో ఆ రంగం కూడా తీవ్ర ఒత్తిడిలో ఉంది. కేవలం లెక్కల్లో స్థిరత్వం చూపిస్తూ, క్షేత్రస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతింటే ఆ స్థిరత్వం వల్ల ప్రయోజనం ఏంటని సదరు కథనం ప్రశ్నించింది.

## పంజాబ్‌లో 'రిమోట్ కంట్రోల్' హత్యలు..
# విదేశాల నుంచి హత్యలకు స్కెచ్

పంజాబ్: పంజాబ్‌లో 'రిమోట్ కంట్రోల్ హత్యలు' భద్రతా వర్గాలకు పెను సవాలుగా మారాయి. విదేశాల్లో తలదాచుకుంటున్న నేరగాళ్లు.. స్థానిక ముఠాల ద్వారా హత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత లక్కీ ఒబెరాయ్ హత్య వెనుక కూడా విదేశీ గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్ ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం మోపారు. గత కొన్నేళ్లుగా పంజాబ్‌లో గ్యాంగ్‌స్టర్ల ముఠాలు పెట్రేగిపోతున్నాయి. విదేశాల్లో ఉంటున్న ప్రధాన నేరగాళ్లు, స్థానికంగా యువకులను నియమించుకుని రాజకీయ హత్యలు, బెదిరింపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ ఈ గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్‌ను తమకు అనుకూలంగా మార్చుకుంది. ఖలిస్థాన్ అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు వీరిని వాడుకుంటోంది. దావూద్ ఇబ్రహీంతో గతంలో కుదుర్చుకున్న తరహాలోనే ఈ ముఠాలతోనూ ఐఎస్ఐ ఒప్పందం చేసుకుంది. డ్రగ్స్ ద్వారా వచ్చిన డబ్బులో 40శాతం వాటాను తీసుకుని, ఆ నిధులను ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ గ్యాంగ్‌స్టర్-టెర్రర్ నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇప్పటికే విస్తృత దర్యాప్తు చేస్తోంది. ఈ ముఠాలను అణచివేసేందుకు పంజాబ్ పోలీసులు 'ఆపరేషన్ ప్రేయర్-2' చేపట్టారు. 'గ్యాంగ్‌స్టర్లపై వేటు' పేరుతో జరిగిన ఈ ఆపరేషన్‌లో సుమారు 10,000 మంది పోలీసులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్యాంగ్‌స్టర్ల ఇళ్లు, రహస్య స్థావరాలపై ఏకకాలంలో దాడులు చేసి 1,100 మందిని అరెస్ట్ చేశారు. మొదటి దశ ఆపరేషన్‌లో ఇప్పటికే 3,256 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని దాడులు ఉంటాయని స్పష్టం చేశారు. గతేడాది నవంబర్ నుంచి ఈ ఏడాది జనవరి మధ్య రాష్ట్రంలో ఆరు టార్గెటెడ్ హత్యలు జరగడంతో వ్యాపార వర్గాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. శాంతిభద్రతలు క్షీణించాయని ప్రతిపక్షాలు ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, అమెరికా, కెనడా అధికారుల సహాయంతో విదేశాల్లోని సూత్రధారులను పట్టుకునేందుకు ఎన్ఐఏ ప్రయత్నిస్తోందని అధికారులు తెలిపారు.

## చంద్రబాబు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నా

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నిన్న రాత్రి చంద్రబాబు ఢిల్లీకి చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో ఆయనకు పార్టీ ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ పోర్టు లాంజ్ లో ఆయన పార్టీ ఎంపీలతో వివిధ అంశాలపై చర్చించారు. మరోవైపు, అదే సమయంలో ఢిల్లీ ఎయిర్ పోర్టులోనే ఉన్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్... ఎయిర్ పోర్టులో చంద్రబాబు ఉన్నారనే విషయం తెలుసుకుని ఆయన వద్దకు వచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇద్దరూ కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. అనంతరం చంద్రబాబు ఢిల్లీలోని 1-జన్ పథ్ (తన అధికారిక నివాసం)కు వెళ్లారు. సచిన్ ముంబైకి బయల్దేరారు. చంద్రబాబును కలిసిన విషయాన్ని సచిన్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబును కలవడం గొప్ప అనుభూతి అని సచిన్ అన్నారు. నిన్న రాత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# కొండాపూర్‌లో హైడ్రా కొరడా..
## రూ.700 కోట్ల విలువైన భూమికి రక్షణ

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన కొండాపూర్‌లో భారీ భూ కబ్జా యత్నాన్ని హైడ్రా అధికారులు అడ్డుకున్నారు. సుమారు రూ. 700 కోట్ల విలువైన 4 ఎకరాల 'జంగమోని కుంట' చెరువు భూమిని కబ్జాదారుల చెర నుంచి కాపాడారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం - మదీనగూడ మార్గంలో ఉన్న ఈ చెరువును కబ్జాదారులు పూర్తిగా మట్టితో నింపి చదును చేశారు. చెరువు ఆనవాళ్లు కూడా లేకుండా చేసి, దాన్ని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధం చేశారు. ఇటీవల 'జంగమోని కుంట మాయం' అయిందంటూ పత్రికల్లో వచ్చిన కథనాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే స్పందించిన హైడ్రా అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. చెరువును కబ్జా చేసినట్లు నిర్ధారించుకున్న తర్వాత కఠిన చర్యలు చేపట్టారు. భూ ఆక్రమణకు పాల్పడిన వారిపై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, చెరువును కాపాడేందుకు హైడ్రా ఆధ్వర్యంలో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం సరికాదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. పదవీ విరమణ చేసి రెండేళ్లయినా బెనిఫిట్స్ బకాయిలను చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. రిటైర్డ్ అయ్యాక ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మానసిక వేదనకు గురి చేస్తుండటం క్షమించరాని నేరమని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృత్యు ఒడికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగ విరమణ చేసిన వెంటనే బెనిఫిట్స్ అన్నీ చెల్లించి సగౌరవంగా సన్మానించి పంపించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. తక్షణమే వారి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష చేస్తామని అన్నారు.

# 'అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు ఎందుకు డిమాండ్ చేయరు?'

మొదటి పేజి తరువాయి

కేఆర్ఎంబీకి లేఖ రాశారని, మరి ఏపీ ప్రభుత్వం 80 శాతం నీళ్ళు వాడుకుంటే , రేవంత్ రెడ్డి , ఉత్తమ్‌లు గాడిద పళ్లు తోముతున్నారా?, 80 శాతం నీళ్ళు వాడుకుంటే, తెలంగాణ ప్రభుత్వం నిద్ర పోతుందా? అని నిలదీశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని , ఆ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని హరీష్ స్పష్టం చేశారు. రాష్ట్ర హక్కులను సీఎం రేవంత్‌రెడ్డి కాపాడాలని, ఈఎన్‌సీ పోస్టుల భర్తీపై సైతం సర్కార్ నిర్లక్ష్యంగా ఉందని హరీష్ మండిపడ్డారు.

## అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే
# ఏపీ ప్రథమ స్థానంలో ఉంది

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో పన్నుల రాబడి, ఆర్థిక స్థితిగతులపై చంద్రబాబు చేస్తున్న అసత్య ప్రచారంపై ఎక్స్ వేదికగా స్పందించారు. 'పన్నుల రాబడిలో ఏపీ దేశంలోనే 22 వ స్థానానికి పడిపోయింది. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ లెక్కలే దీనికి నిదర్శనంగా నిలిచాయి. కాని చంద్రబాబు ప్రభుత్వం కల్పిత జీఎస్‌డీపీ లెక్కలతో ప్రజలను మభ్యపెడుతోంది. రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రజలను భ్రమ కల్పిస్తున్నారు. 2024-25లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75% గా ఉందనీ.. జాతీయ వృద్ధిరేటు 9.8% మాత్రమేనని చంద్రబాబు ప్రకటించారు. అలాగే 202526లో రాష్ట్ర వృద్ధి 10.75%గా ఉంటుందనీ..జాతీయ వృద్ధిరేటు 8.0% మాత్రమేనని ప్రకటించారు. దీని ప్రకారం 202324 నుంచి 202425 మధ్య రెండేళ్ల కాలానికి సగటు వార్షిక వృద్ధిరేటు 11.09%గా చూపిస్తోంది. ఈ ఏడాది రాష్ట్రం దేశంలో 3వ స్థానంలో ఉందని కూడా ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇవేవీ స్వతంత్ర సంస్థలు విడుదల చేసిన గణాంకాలు కావు. ఇవి పూర్తిగా చంద్రబాబు కార్యాలయంలో తయారుచేసిన అంకెలే. వాటినే వాస్తవాలుగా ప్రచారం చేస్తున్నారు. ఈ గణాంకాలు నిజమైతే, ప్రభుత్వ ఆదాయాల్లోనూ అదే స్థాయి వృద్ధి కనిపించాలి. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి 9 నెలల కాగ్ నివేదికలు చూస్తే వాస్తవ పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నాయో తెలుస్తుంది. నిజానికి ఈ రెండేళ్ల కాలంలో ప్రభుత్వ పన్ను ఆదాయాల వృద్ధి కేవలం 1.97% మాత్రమే. 11.09% వంటి భారీ జీఎస్‌డీపీ వృద్ధిని చూపిస్తున్న రాష్ట్రం.. పన్ను ఆదాయాల్లో మాత్రం కేవలం 1.97% వృద్ధిని సాధించడం ప్రపంచంలోని ఆర్థిక నిపుణులందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. విజనరీ అని చెప్పుకునే చంద్రబాబు నాయకత్వంలో తయారుచేసిన కల్పిత గణాంకాల వల్లే ఇలాంటి అంకెలు సాధ్యమవుతాయి 23 రాష్ట్రాల్లో పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఏపీ 22వ స్థానంలో ఉంది. అంటే చివర నుంచి రెండో స్థానంలో ఉంది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయాలు 9.64% పెరగ్గా.. ఏపీ పన్ను ఆదాయాలు మాత్రం 1.97% మాత్రమే పెరిగాయి. అయినప్పటికీ ఏపీ పనితీరు కేంద్ర ప్రభుత్వానికంటే మెరుగైనదట!. చంద్రబాబు ప్రభుత్వంలో ఏపీ ఏదైనా విషయాల్లో మొదటి స్థానం సాధించిందంటే.. అది కేవలం ప్రభుత్వ అప్పులు, అవినీతి, రాజకీయ కక్షసాధింపు చర్యలు, తప్పుడు ప్రచారాల్లోనే' అంటూ దుయ్యబట్టారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు..
## ఏపీ ప్రాజెక్టులపై కేంద్ర జలశక్తి
# మంత్రితో కీలక భేటీ

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రికి సవివరంగా తెలియజేశారు. భేటీలో ప్రధానంగా రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రాజెక్టు పనులకు ఆటంకంగా ఉన్న "స్టాప్ వర్క్ ఆర్డర్"ను శాశ్వతంగా ఎత్తివేయాలని కోరారు. కుడి, ఎడమ కాలువల సామర్థ్యం పెంపు కారణంగా పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు. అలాగే, భూసేకరణ, పునరావాసం వంటి పనులు చేపట్టాల్సిన ఫేజ్-××కు అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరమని, వాటిని వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, గోదావరి వరద జలాలను రాయలసీమ వంటి వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదించిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు గురించి వివరించారు. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చి, సాంకేతిక, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారంపైనా సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య ఉన్న వంశధార నదీ జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు ట్రైబ్యునల్ తుది నివేదికను వెంటనే గెజెట్‌లో ప్రచురించాలని, తద్వారా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని కోరారు. అలగే ఏపీ-తెలంగాణ మధ్య గోదావరి జలాల పంపకంపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, దీని పరిష్కారానికి తక్షణమే గోదావరి నీటి వివాదాల ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు ప్రతిపాదనపై ఏపీ అభ్యంతరాలను బలంగా వినిపించారు. డ్యామ్ ఎత్తు పెంచితే దిగువన ఉన్న ఏపీకి నీటి ప్రవాహంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# కల్వకుంట్ల కవిత సమస్య వారి అంతర్గత కుటుంబ సమస్య

మొదటి పేజి తరువాయి

తానేదో బూతులు మాట్లాడుతున్నట్లు తప్పుపడుతున్న వారు.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఉద్దేశించి రండా అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. 'మంది సంసారాలను కూలదోసేలా వార్తలు ప్రసారం చేస్తే జైలుకు వెళ్లాల్సిందే. కాళేశ్వరంపై సీబీఐ ఎందుకు దర్యాప్తు చేయడం లేదు? వారు తిరస్కరిస్తే మేము విచారణ చేయిస్తాం. ఫోన్ ట్యాపింగ్ కేసు 3 నెలలుగా పురోగతి సాధిస్తోంది. నేను ఏ ఎన్నికలను రెఫరండంగా భావించడం లేదు. స్థానిక ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేదు. స్థానిక నాయకులకే వదిలిపెట్టాం. ఎన్ని మునిసిపాలిటీల్లో విజయం సాధిస్తామన్నది అంచనా వేయలేదు. అజహరుద్దీన్‌ను ఎమ్మెల్సీగా నియమించేందుకు గవర్నర్‌కు ప్రతిపాదన పంపించాం..' అని సీఎం తెలిపారు.

తిరుమల లడ్డూ వ్యవహారంపై విలేకరులు ప్రశ్నించగా..అది పక్క రాష్ట్రానికి సంబంధించిన విషయమని రేవంత్ అన్నారు. తెలంగాణలోని దేవాలయాల్లో విజయా డెయిరీ నెయ్యినే వాడాలని ఆదేశించామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుకెళ్లడానికి కేటీఆర్, హరీశ్ పోటీ పడుతున్నారని, అలా వెళ్తే సీఎం కావచ్చని భావిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే జైలుకెళ్లిన కవిత కూడా సీఎం అవుతానని భావిస్తోందని రేవంత్ వ్యాఖ్యానించారు

అసెంబ్లీ ఎన్నికలు 2029లోనే జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. 2028 అక్టోబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన, కుల గణన ప్రక్రియ తర్వాత నియోజకవర్గవర్గాల పునర్విభజన జరుగుతుందని, అలాగే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు, జమిలి ఎన్నికలు.. ఇవన్నీ అమలు చేయాలని కేంద్రం భావిస్తోందని చెప్పారు. 'పార్లమెంట్ స్థానాల డీలిమిటేషన్‌ను జనాభా లేదా ప్రోరేటా ప్రకారం చేసినా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. అందుకే ప్రస్తుతం ఉన్న మాదిరిగానే సీట్ల పెంపు ఉండాలి తప్ప మార్చకూడదు. అయితే ఏ విధానాన్ని అవలంభిస్తారన్నది కేంద్రం ఇప్పటివరకు స్పష్టం చేయలేదు. కానీ కొత్తగా కట్టిన పార్లమెంట్‌ను 840 సభ్యులు కూర్చొనే విధంగా నిర్మించారు. 50 శాతం సీట్ల పెంపు ప్రోరేటా పద్ధతిలో చేస్తే తమిళనాడులో 40 సీట్లున్న లోక్‌సభ స్థానాలు 60కి పెరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి 120కి పెరుగుతాయి..' అని సీఎం చెప్పారు. 'రాష్ట్రంలో జిల్లాల కుదింపు లేదా పెంపు ఏదీ చేపట్టడానికి ఇప్పుడు వీలులేదు. ఎందుకంటే జనగణన పూర్తయ్యే వరకు ఎలాంటి సరిహద్దుల మార్పులు చేయొద్దని కేంద్రం అన్ని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అయినా ఎలాంటి మార్పు చేయాలన్నా అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామే తప్ప నాలుగు గోడల మధ్య కాదు. పరిగిలో జరిగిన సమావేశంలో నేను మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తా అన్నట్లు పత్రికల్లో రాయడం సమంజసం కాదు. చేవెళ్ల నియోజకవర్గంలోని మునిసిపాలిటీలకు నిధులు తీసుకురావడం, అభివృద్ధి చేసే బాధ్యతను రంజిత్‌రెడ్డికి ఇస్తానని నేను చెప్పా..' అని రేవంత్ వివరణ ఇచ్చారు.

## కేంద్ర సహకారంతో వ్యవసాయాన్ని
# మరో స్థాయికి తీసుకెళతాం

మొదటి పేజి తరువాయి

కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంగళవారం సమావేశమయ్యారు. ఈ భేటీ చాలా ఫలప్రదంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. "దేశ వ్యవసాయ జీడీపీలో ఆంధ్రప్రదేశ్ వాటా 9.9 శాతంగా ఉంది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రమంత్రి సలహాలు, సూచనలు కోరాను. మా విజ్ఞప్తి మేరకు, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒక యాక్షన్ ప్లాన్, వాల్యూ-ఎడిషన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని శివరాజ్ సింగ్ తన శాఖ అధికారులను ఆదేశించారు" అని వెల్లడించారు. త్వరలో కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలోనే అన్ని శాఖల మంత్రులతో సమావేశమవుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా దాదాపు 10 శాతం ఉందని ప్రశంసించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం హార్టికల్చర్ హబ్‌గా ఎదుగుతోందని, బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలను వేగంగా అమలు చేస్తోందని కొనియాడారు. ఈ భేటీపై సీఎంవో కూడా ప్రకటన చేసింది. అందులో పేర్కొన్న మేరకు... రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో చర్చించారు. సేంద్రీయ సాగుపై ప్రత్యేక దృష్టి సారించామని, 2024-25 సంవత్సరంలో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని చంద్రబాబు ఆయనకు తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించినందున గ్రీన్ బోనస్ ప్రోత్సాహకాలను ఇవ్వాలని కోరారు. కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ. 200 కోట్ల మేర సాయం చేయాలని, కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు ఆధునాతన పద్దతులపై ట్రైనింగ్, నర్సరీల విస్తరణకు సహకరించాలని అన్నారు. పర్ డ్రాప్ మోర్ క్రాప్ పథకం పెండింగ్ లో ఉన్న రూ.695 కోట్లు విడుదల చేయాలని, ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ సిస్టం కింద 2025-26 సీజన్‌లో తోతాపూరి మామిడికి కేంద్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.100 కోట్ల సాయాన్ని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉన్నందున ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు.

## రూ.3.25 లక్షల కోట్ల మెగా డీల్‌కు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్!

మొదటి పేజి తరువాయి

(ఎంఆర్ఎఫ్ఏ) కార్యక్రమంలో భాగంగా ఫ్రాన్స్‌కు చెందిన 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఈ వారంలోనే ఆమోదం తెలిపే అవకాశం ఉంది. సుమారు రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందం దేశ రక్షణ రంగ చరిత్రలోనే అతిపెద్దది కానుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఢిల్లీ పర్యటనకు కొద్ది రోజుల ముందే ఈ కీలక పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఒప్పందం కేవలం విమానాల కొనుగోలుకే పరిమితం కాదు. ఇందులో భాగంగా దాదాపు 100 యుద్ధ విమానాలను "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమం కింద దేశీయంగానే తయారు చేయనున్నారు. అత్యాధునిక ఫైటర్ జెట్ టెక్నాలజీ బదిలీతో పాటు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించే నిబంధనలు కూడా ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ డీల్ ఖరారైతే ఫ్రాన్స్ తర్వాత రఫేల్ యుద్ధ విమానాలను అత్యధిక సంఖ్యలో వినియోగిస్తున్న దేశాలలో ఒకటిగా భారత్ నిలుస్తుంది. భారత్ వద్ద ఇప్పటికే 36 రఫేల్ 'జ' వేరియంట్ ఫైటర్ జెట్లు ఉన్నాయి. 2024 డిసెంబర్‌లో చివరి విమానం వాయుసేనకు అందింది. ఈ జెట్లను అంబాలాలోని 'గోల్డెన్ యారోస్' (నెం.17 స్క్వాడ్రన్), బెంగాల్‌లోని హసిమారాలో ఉన్న 'ఫాల్కన్స్' (నెం.101 స్క్వాడ్రన్)లలో మోహరించారు. వీటితో పాటు రూ.63,000 కోట్లతో 26 నేవల్ వేరియంట్ (రఫేల్-వీ) జెట్ల కొనుగోలుకు కూడా భారత్ ఆర్డర్ ఇచ్చింది. ఈ నేవల్ వేరియంట్ జెట్లను ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య విమాన వాహక నౌకలపై మోహరిస్తారు.

టాటా భాగస్వామ్యంతో దేశీయ ఉత్పత్తి

మేక్ ఇన్ ఇండియాలో భాగంగా హైదరాబాద్ కేంద్రంగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) కీలక పాత్ర పోషించనుంది. రఫేల్ జెట్‌కు సంబంధించిన ఫ్యూజ్‌లేజ్ (విమాన ప్రధాన భాగం) సెక్షన్లను ఇక్కడ తయారు చేస్తారు. 2028 నాటికి మొదటి ఫ్యూజ్‌లేజ్ సెగ్మెంట్లు తయారవుతాయని, నెలకు రెండు పూర్తి ఫ్యూజ్‌లేజ్‌లను అందించాలనే లక్ష్యంతో పనిచేయనున్నట్లు తెలుస్తోంది. అంతిమ అసెంబ్లింగ్ ఫ్రాన్స్‌లోని డస్సాల్ట్ ఏవియేషన్ ఫెసిలిటీలో జరుగుతుంది. గతేడాది మేలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో, అలాగే లధక్‌లో కూడా రఫేల్ జెట్లు తమ సత్తా చాటాయి. 250 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల 'స్కాల్ప్' క్రూయిజ్ క్షిపణులను ఈ ఆపరేషన్‌లో రఫేల్స్ ప్రయోగించినట్లు సమాచారం. ఈ యుద్ధ విమానాలు మెటియోర్, హ్యామర్ వంటి శక్తిమంతమైన క్షిపణులను కూడా మోయగలవు. ఈ భారీ ఒప్పందంతో భారత రక్షణ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది.

## మహదేవప్పది ఆత్మహత్య కాదు...
# కాంగ్రెస్ చేసిన హత్య: బండి సంజయ్

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలన్నీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. మహదేవప్ప ఆత్మహత్యపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మహదేవప్పది ఆత్మహత్య కాదని... కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు, అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదని... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా భూస్థాపితం చేసే రోజులు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే రోజులు రాబోతున్నాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ పై యుద్ధం ప్రకటిస్తామని చెప్పారు. బీజేపీ కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలని, బీజేపీ నాయకత్వం వారికి అండగా ఉంటుందని సంజయ్ తెలిపారు. మహదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, మహదేవప్ప ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందిస్తూ... మహదేవప్ప ఆత్మహత్య తనను కలచివేసిందని అన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు.

# నక్సలిజంతో ఏ సమాజమూ బాగుపడలేదు

జగదల్‌పూర్ (ఛత్తీస్‌గఢ్): నక్సలిజం వల్ల ఏ సమాజం బాగుపడలేదని, అది ఉన్న చోటల్లా విధ్వంసమే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజాన్ని మార్చి 31 నాటికి దేశం నుంచి పూర్తిగా తుడిచిపెట్టేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికీ కొందరు మావోయిస్టులు గిరిజన యువతులను తమ దళంలో కొనసాగిస్తుండడంపై అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన మావోయిస్టులందరూ లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలని, వారికి గౌరవప్రదమైన పునరావాసం కల్పిస్తామని సూచించారు. అలా కాదని ఇంకా ఆయుధాలతో విధ్వంసం సృష్టిస్తామంటే మాత్రం తామూ ఆయుధాలతోనే గట్టిగా బదులిస్తామని హెచ్చరించారు. 'మేం ఎవరితో పోరాడాలని అనుకోవట్లేదు. గిరిజన సోదరులు, అక్కా చెల్లెళ్లను కాపాడుకోవాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం బస్తర్ ప్రాంతం అభివృద్ధి మార్గంలో నడుస్తోంది. పాఠశాలలు తెరవడంతో పాటు రోడ్లు, మొబైల్ టవర్లు, పోస్టాఫీసులు, విద్యుత్తు సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని అమిత్ షా వెల్లడించారు.

## ఏపీలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయండి

ఢిల్లీ: బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం కోరారు. తాడిపత్రి నుంచి ముంబయి జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్నారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఉత్తర- దక్షిణ భారత్‌లను కలిపేలా ఇటార్సీ-విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్- చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సహా ఆదివాసీ ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హైదరాబాద్- శ్రీశైలం- మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని, తిరుపతి మీదుగా విజయవాడ-బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

ఢిల్లీ: లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

# కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

ఢిల్లీ: అసోం అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఈ క్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు 1,200 ఎకరాల భూములు ఆక్రమించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో, కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై హిమంత రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేలా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై పరువునష్టం దావా వేశానని హిమంత తెలిపారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనపై దురుద్దేశపూర్వకంగా, పరువుకు భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. వారి నుంచి రూ. 500 కోట్ల నష్ట పరిహారం కోరుతూ పరువునష్టం దావా వేశానని తెలిపారు.

## చందనాలంకారంలో శ్రీ కాలభైరవ స్వామి



నేటి శుభోదయ. : చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగిరి పట్టణంలో వెలసి ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక చందన అలంకరణ మిక్కిలి వైభవంగా ఆకర్షణగా ప్రధాన అర్చకులు ప్రత్యేక అలంకరణ చేశారు ప్రతినెలా జరుగు విశేషాష్టమీ నందు స్వామివారికి పాలు, పంజామృతం, పన్నీరు ,ఎలనీరు, విభూది మరియు సుగంధ ద్రవ్యములతో అభిషేక అర్చనలు జరిగాయి, అభిషేక అనంతరము స్వామివారికి చందనాలంకార ప్రత్యేక ఆకర్షణ గా అలంకరించారు పుష్పమాలలో, వడమాలలో, స్వామి వారి దేదీపముగా భక్తులు దర్శించుకున్నారు ఉభయ దారులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేక అర్చనలు చేసుకొని మొక్కులు తీర్చుకొని స్వామి వారి అనుగ్రహం పొందారు విచ్చేసిన భక్తులకు మహిళా భక్తులకు ఆలయం నిర్వాహకులు తీర్థ ప్రసాదములతో పాటు వివిధ రకములైన ప్రసాదములు ఉభయదారులు తమకు తోచిన వివిధ రకములైన ప్రసాదములు పంచారు కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 12వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### వామపక్ష,ప్రజా సంఘాల పిలుపు



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 10 నేటి శుభోదయ: కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నాడు వామపక్ష , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్గంపేట రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో రెండో విడత అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్లో తనకున్న పశుబలంతో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఆమోదించింది. కరోనా కాలంలో దేశవ్యాప్తంగా ప్రజల పైన సంపూర్ణమైన లాక్డౌన్ విధించిన సమయంలో మూడు కోడ్లన్ను ఆమోదించింది .ఈ ఆరు సంవత్సరాలుగా దేశంలో అనేక నిరసనలు ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకంగా జరుగుతుండడంతో అవి ఆచరణలో అమల్లోకి రాలేదని ఆయన తెలిపారు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరుకూర్తి ఏసు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల అండదండలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో తనకున్న సంఖ్య బలాన్ని ఉపయోగించుకొని కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాన్ని చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను ఉనికిలోకి తెచ్చిందని ఆయన తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు నిర్వహించాల్సిన నిరంతర పోరాటానికి ప్రారంభ కార్యక్రమంగా ఈ సమ్మెను విజయవంతంగా నిర్వహిస్తామని వక్తలు పిలుపునిచ్చారు .ఈ సమ్మెలో ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థి,మేధావులు, రైతు కూలీలు పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, స్కూలు, కళాశాలలు ,ఫ్యాక్టరీలు, కంపెనీలు స్వచ్ఛందంగా మూసివేసి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో పి డి యస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్, ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, సిఐటియు మండల కార్యదర్శి బి సుజాత, వైవి కృపాభాయ్, బివివి లక్ష్మి,ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గంటా బాలరాజు, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కే. రామలింగేశ్వరరావు, డాన్ శ్రీను, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు బాబురావు, పిఓడబ్ల్యూ (స్త్రీ విముక్తి) నాయకురాలు నాగమణి పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల సన్నద్ధం.. సిబ్బంది సంసిద్ధం..

### విధి నిర్వహణకు తరలిన ఎన్నికల సిబ్బంది..
### విధులు కేటాయించిన ఎన్నికల అధికారి సునీతా రెడ్డి..
### ఓటు హక్కు వినియోగించుకోబోతున్న 53, 403 ఓటర్లు
### 76 పోలింగ్ బూతులు
### షాద్ నగర్ వార్డుల వారీగా 300 మందికి పైగా సిబ్బంది..
### 200 మందికి పైగా పోలీసుల బందోబస్తు..
### ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ లక్ష్మీనారాయణ



**(నేటి శుభోదయ):** మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారులు సంసిద్ధమయ్యారు.. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసుకొని విధి నిర్వహణకు తరలుతున్నారు.. జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి సునీతా రెడ్డి ఆధ్వర్యంలో విధుల కేటాయింపు జరిగింది. 28 వార్డులకు సంబంధించి 53, 403 ఓటర్లకు గాను 76 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారిని సునీతా రెడ్డి తెలిపారు. 300 మందికి పైగా పీవోలు, ఏపీవోలు, ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆర్డీవో సరిత సమక్షంలో విధుల కేటాయింపులు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్నికల సిబ్బంది బాక్సులు తీసుకొని ఎన్నికల విధినిర్వాహణకు సమాయత్తమయ్యారు. మరోవైపు పోలీసులు కూడా 28 వార్డుల్లోనూ భారీ బందోబస్తుకు ఏర్పాటు చేస్తున్నారు. డిసిపి శిరీష ఆధ్వర్యంలో 200 మందికి పైగా పోలీసులు వార్డుల వద్ద బందోబస్తు నిర్వహించనున్నారు. సమస్యాత్మక వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మున్సిపాలిటీలో ఆరు వార్డులను సమస్య సమస్యాత్మక వార్డులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియను బందోబస్తును స్థానిక ఏసిపి లక్ష్మీనారాయణ ఉదయం పరిశీలించారు..

## ఆపిల్ గుర్తుతో ప్రజల ముందుకు కడిగళ్ల సుజాత భాస్కర్

### 20వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి - అభివృద్ధే లక్ష్యంగా హామీలు




మోయినాబాద్, ఫిబ్రవరి 10 (నేటి శుభోదయ ): మోయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కడిగళ్ల సుజాత భాస్కర్ ప్రజల ముందుకు వచ్చారు. ఆపిల్ గుర్తుతో పోటీ చేస్తున్న ఆమె, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. వార్డులో మౌలిక వసతుల లోపం ఉందని గుర్తించిన సుజాత భాస్కర్, ఎన్నికల్లో గెలుపొందితే సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రతి వీధిలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని, అవసరమైన చోట కొత్త నీటి సౌకర్యాలు కల్పిస్తానని చెప్పారు. అలాగే కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, పేదల వివాహాలకు సహాయంగా వివాహ విరాళాలు అందించడమూ తన హామీల్లో భాగమన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్రీడలపై అవగాహన పెంచడం, యువజన సంఘాల కోసం ప్రత్యేక గదులు (యూత్ అసోసియేషన్ రూమ్స్) ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. ప్రజల ఆశీర్వాదంతో అవకాశం ఇస్తే 20వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని కడిగళ్ల సుజాత భాస్కర్ పేర్కొన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

## ఫిబ్రవరి 11న జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో పోలింగ్

సంగారెడ్డి, ఫిబ్రవరి 10 శుభోదయ ప్రతినిధి : జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో ఈ నెల 11న (బుధవారం) నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని స్థాయిల్లో ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఎన్నికలు సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్,



జిన్నారం, ఆందోల్--జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలలో జరగనున్నాయి. జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో మొత్తం 256 వార్డులు ఉండగా, వాటికి గాను 541 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసారు.

మొత్తం 3,41,808 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొననున్నారు. వారిలో

పురుషులు – 1,71,151
మహిళలు – 1,70,638
ఇతరులు – 19

### మున్సిపాలిటీ వారీగా ఓటర్ల వివరాలు

ఆందోల్–జోగిపేట్ : 20 వార్డులు, 32 పోలింగ్ కేంద్రాలు 16,450 మంది ఓటర్లు

గడ్డపోతారం : 18 వార్డులు 18 పోలింగ్ కేంద్రాలు 11,983 ఓటర్లు

గుమ్మడిదల : 22 వార్డులు 44 పోలింగ్ కేంద్రాలు 23,926 ఓటర్లు



ఇంద్రేశం : 18 వార్డులు 19 పోలింగ్ కేంద్రాలు 13,086 ఓటర్లు

ఇస్నాపూర్ : 26 వార్డులు 60 పోలింగ్ కేంద్రాలు 35,912 ఓటర్లు

జిన్నారం : 20 వార్డులు 22 పోలింగ్ కేంద్రాలు 12,473 ఓటర్లు

కోహీర్ : 16 వార్డులు 16 పోలింగ్ కేంద్రాలు 10,832 ఓటర్లు

నారాయణఖేడ్ : 15 వార్డులు, 30 పోలింగ్ కేంద్రాలు 17,675 ఓటర్లు

సదాశివపేట : 26 వార్డులు, 58 పోలింగ్ కేంద్రాలు 36,982 ఓటర్లు

సంగారెడ్డి : 38 వార్డులు, 121 పోలింగ్ కేంద్రాలు 83,668 ఓటర్లు

జహీరాబాద్ : 37 వార్డులు 121 పోలింగ్ కేంద్రాలు 78,819 ఓటర్లు

పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో 103 మంది రిటర్నింగ్ అధికారులు,

103 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 649 మంది ప్రిసైడింగ్ అధికారులు, 649 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు,1,948 మంది ఇతర పోలింగ్ అధికారులు,73 మంది మైక్రో అబ్జర్వర్లు , 49 మంది జోనల్ ఆఫీసర్లను నియమించారు.

### ప్రశాంతంగా, సురక్షితంగా పోలింగ్ జరిగేలా

శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించి, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

## గిరిజన సంఘం



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ లేబర్ కోడ్లా ను అమలులోనికి తీసుకువస్తూ కార్మిక హక్కులను కాలరాసే చర్యలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని గిరిజన సంఘం జిల్లా నాయకులు సిసం సురేష్ అన్నారు. సోమవారం నాడు చింతూరు కేంద్రంలో గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సీసం సురేష్ కేంద్రంలోని బిజెపి అధికారంలోనికి వచ్చాక దేశంలోని సంపదను కార్పొరేట్ అధినేతలకు దోచి పెట్టడమే పనిగా వ్యవహరిస్తుందని దేశంలోని కార్మికులు తమ హక్కులు ఉండాలని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ అధినేతలకు లాభం చేకూర్చే విధంగా ఉండే లేబర్ కోడ్లను



ఈ దేశ కార్మికులపై రుద్దాలని చూస్తుందని అంతేకాకుండా ఈ దేశంలోని రైతాంగం ఎన్నో ఏళ్లగా తాము కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని అనేక సందర్భాలలో పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తా ఉంది తప్ప రైతుల గోడు పట్టించుకోవడంలేదని అన్నారు, ఈనాడు అనేక నూతన సంస్కరణల పేరుతో విద్యుత్ సంస్కరణలు ఒప్పందాలు తో రైతులకు మరియు సబ్సిడీ విద్యుత్తును పొందుతున్న సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి పెద్ద ప్రమాదం వచ్చి పడిందని ఈ విధానాలు ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు, గ్రామీణ పేదలకుకనీసం ఒక పూట భోజనం అందిస్తున్న ఉపాధి హామీ పథకముకు రాష్ట్రాలపై 40 శాతం నిధులు భారాలు వేయడం ద్వారా చట్టాన్ని నీరుగార్చడం కేంద్ర ప్రభుత్వం చేసిందని ఈ విధానాల ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో పేదరికం నిరుద్యోగం పెరుగుదని తక్షణమే ఉపాధి హామీ నూతన చట్టం విబి జి రామ్ జి చట్టాన్ని నిలుపుదల చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉన్న విధివిధానాల్ని కొనసాగిస్తూ గ్రామీణ నిరుద్యోగానికి ఆసరాగా నిలబడాలని ఈ సందర్భంగా అన్నారు అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలోని ఉన్న చట్టాలను తూట్లుబడుస్తూ సహజ వనరులను కొండలను గుట్టలను మైనింగ్కు కార్పొరేట్ అధినేతలకు కట్టబెట్టి వారి లాభాల్లో వాటాలు పొందే అందుకే నేడు కేంద్రంలోనున్న బిజెపి రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వాలు వ్యవహరిస్తా ఉన్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా జరిగే మహా ప్రదర్శనలలో గిరిజన ప్రజానీకం మరియు రైతాంగం ఉపాధి హామీ కార్మికులు అందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాండు నాగార్జున, పొడియం జానీ, కారం మనోజ్ ముర్రం పిడగయ్య, కుంజ శ్రీను, వన రాజు, తదితరులు పాల్గొన్నారు

## పిఆర్సి పై సీఎం కి పోస్ట్ కార్డు ద్వారా వినతి






గోకవరం-నేటిసుబోదయ.: యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గోకవరం యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని వినతిని పంపించారు. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ 11వ పిఆర్సి లో జరిగిన ఆర్థికపరమైన నష్టానికి మీ హాయంలో న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆశించారన్నారు.కానీ 2023 జూలై 1 నుండి అమలు కావలసిన పిఆర్సి కమిషన్ ఇంతవరకు నియమించలేదని తెలిపారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తున్నప్పటికీ చెల్లించవలసిన బకాయిలు పెరుగుపోతున్నాయి అన్నారు. దీని వలన ఉద్యోగులు ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురవుతున్నారన్నారు. క్రింద తెలిపిన మా యొక్క డిమాండ్స్ వెంటనే చెల్లించాలని కోరారు. పిఆర్సి కమిషన్ చైర్మన్ వెంటనే నియమించాలని, 29 శాతం ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల పెన్షనర్ల బకాయిల చెల్లింపులకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2004 ముందు నియమక ప్రక్రియ పూర్తయిన వారికి పాత పెన్షనర్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రానున్న బడ్జెట్ సమావేశాలలో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణం, మండల గౌరవ అధ్యక్షులు అనిల్ కుమార్, అధ్యక్షులు పీవీ ఎస్ ఎస్ ఆర్ త్రిమూర్తులు, ప్రధాన కార్యదర్శి పివిఎస్ఎస్ వి ప్రసాద్,సహాయ అధ్యక్షులు ఆర్ హరినాద్, కార్యదర్శి లు రమేష్, గంగాధర్, బాలుదొర, పత్రిక బాద్యులు విశ్వనాథ పాల్గొన్నారు.

## అతి తక్కువ ధరలకె ఉత్తమ వైద్య సేవలు

### - చైర్మన్ నామ శ్రీనివాస్.



గోకవరం-నేటిసుబోదయ.: అతి తక్కువ ధరలకె ఉత్తమ వైద్య సేవలు పొందాలని హాస్పిటల్ చైర్మన్ నామా శ్రీనివాస్ అన్నారు. ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం గోకవరంలో పలువురికి ఫ్యామిలీ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ నామా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే సామాన్య ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం కోసం గోకవరంలో. ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదిత్యమల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో గై నకాలజీ పీడియాట్రిక్స్ మెడిసిన్ జనరల్ సర్జరీ ఆర్తోపే డిక్స్ అల్ట్రా సౌండ్ ఉన్నాయన్నారు.అదేవిధంగా ఇతర సర్జరీలు ఆసుపత్రి చార్జీలు అన్నీ కూడా అతి తక్కువ ధరలతో రోగులకు అందుబాటులో ఉన్నాయ అన్నారు. గోకవరం. పరిసర ఏజెన్సీ ప్రాంత ప్రజలందరూ ఈ ఆదిత మల్టీస్పెషాలిటీని ఆసుపత్రిని వినియోగించుకుని వైద్య సేవలను పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామస్తులు మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి తమన్న దొర,మాజీ జడ్పీటీసీ పాలూరి బోసుబాబు, కందుల బాబ్జి,ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



## పారిశుద్ధ్య కార్మికులకు రిక్షాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి



యాడికి ఫిబ్రవరి 10 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శు భోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రమైన యాడికి లోని మేజర్ పంచాయతీ నందు తగినన్ని చెత్త రిక్షాలు లేక పలు వీధులలో చెత్తను తరలించడానికి పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బంది పడటాన్ని చూసి తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారులతో మాట్లాడి మండలానికి 17 చెత్త రిక్షాలు మంజూరు చేయించి యాడికి పంచాయతీకి 10 రిక్షాలు మిగిలినవి ఆయా పంచాయితీలకు తరలించడం జరిగినది. ఈ సందర్భంగా టి.డి.పి.మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ జె.సి. అస్మిత్ రెడ్డి యాడికి మండలానికి ప్రత్యేక దృష్టి సారించి తాడిపత్రి నియోజకవర్గం లో ప్రత్యేక మండలంగా యాడికిని ఒక ప్రత్యేక మండలం గా చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండు అనురాధ,ఈ.ఓ.ఆర్. డి.శశికళ, హాజీపిరా,వంకం నాగరాజు, పంచాయతీ మేస్త్రి రహంతుల్లా, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ట్రైన్ కలెక్టర్




యాడికి ఫిబ్రవరి 10 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: ట్రైనీ కలెక్టర్ సచిన్ రాహేల్ ఐఏఎస్ ఈఎస్ఆర్ మీద యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును మంగళవారం పరిశీలించడం జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈవీ దేవి ఆదేశాను ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాడికి నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ మరియు డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మతృత అభియాన్ ప్రోగ్రామ్ నందు ఐ రిస్క్ గర్భవతులకు పరీక్షించడం జరిగినది. అలాగే ఇక్కడికి వచ్చిన గర్భవతులకు అన్ని రకాల రక్త పరీక్ష నిర్వహించి వారి ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకోవడం, కాన్పులకు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళవలెను అని తెలియజేయడం జరిగింది. గర్భవతులకు రక్తం తక్కువ, ఐరన్, సుక్రోస్ ఇంజెక్షన్లు వేయించుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే తప్పక పాటించాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ఇక్కడికి వచ్చిన గర్భవతులకు పారిశ్రామికవేత్త రాయల చెరువు రమణారెడ్డి గారు ఉచిత భోజన సౌకర్యము కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిహెచ్ ఓ జుబేదా, పిహెచ్ఎఫ్ శోభా కుమారి, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు...





# రేపు మెగా సినీ సంగీతోత్సవం

## ప్రపంచ రికార్డ్ సాధనకై సర్వం సిద్ధం



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: వియంయన్ కల్చరల్ ఆర్గనైజేషన్-ఖమ్మం ఆధ్వర్యంలో గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం పొందడానికి ఈనెల 12 న హైదరాబాద్ హిమాయత్ నగర్ లో గల సరెగ మ్యూజిక్ స్టూడియో వేదిక కానున్నదని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వంజా మాలతినాయుడు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలనుంచి రాత్రి 9 గంటల వరకు 116 సినిమా పాటలను 116 మంది గాయనీ గాయకులతో కలిసి తాను పాడబోతున్నానని,ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి లబ్ధప్రతిష్టులైన గాయనీ గాయకులు ఇందులో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్క గాయనీ గాయకులు ప్రపంచ రికార్డు నెలకొల్పడంలో భాగస్వాములవుతారని,వారందరికీ గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా ధృవీకరణ పత్రాలు అందించబడతాయని అన్నారు. గాయనీ గాయకులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళండి

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి మున్సిపాలిటీ ఎలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రి వర్గ సభ్యులు, శాసనసభ సభ్యుల సహకారంతో అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరుతూ ప్రజాసలన గావిస్తూ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇండస్ట్రియల్ పార్కులో స్థలాల కేటాయింపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకున్న నిర్ణయాలు అని అన్నారు. భారీ వరదల నివారణకు రిటైనింగ్ వాల్, వాకింగ్ ట్రాక్,చిల్డ్రన్స్‌పార్క్,అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ వంటి పనులతో భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామన్నారు. అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. శ్రేణులు అందరు కలిసి కట్టుగా ఉండి విజయం వైపు పయనించాలని, పార్టీ,నాయకులు కార్యకర్తలు పార్టీ లైన్ దాటవద్దని రాబోయే రోజుల్లో పార్టీ అనేక నామినేటెడ్ పదవులు అనేకం కట్టబెట్టడానికి అధినాయకత్వం తయారుగా ఉన్నదని , పార్టీ లైన్ దాటితే కటిన చర్యలు ఉంటాయని అన్నారు.

# కారం గూడెం గ్రామంలో త్రాగునీటి బోరు ఏర్పాటు




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): మండలంలోని కారం గూడెం గిరిజన గ్రామంలో త్రాగునీటి తీవ్రత అధికంగా ఉండటంతో గ్రామస్తులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకేసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ను త్రాగునీటి సమస్యపై వివరించడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి మంగళవారం స్వయంగా తన రిగ్గును తీసుకువెళ్లి కారం గూడెం గిరిజన గ్రామంలో బోరు వేయించడం జరిగింది. అడిగిన వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించిన జమాల్ ఖాన్ ను కార్యం గూడెం గ్రామస్తులు అభినందించారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో త్రాగునీటి ఎద్దడి అధికంగా ఉంటుందని వేసవికాలంలో ప్రజలు నేటి కష్టాలు అధికంగా ఉంటాయని తమకు త్రాగునీటి కష్టాల నుండి కాపాడిన జమాల్ ఖాన్ మరెన్నో సేవలు అందించాలని ఆయన చేసిన సహాయానికి ఎప్పుడు రుణపడి ఉంటామని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాలమన్ రాజు. గ్రామ పెద్దలు సంకురమ్మ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వరరావు, అనిగి చంద్రయ్య, ట్రస్ట్ సభ్యులు రియాజ్ పాల్గొన్నారు.

## కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బాలుడికి

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ముకునూరు గ్రామపంచాయతీ పరిధిలోనీ నర్సింగ పేట గ్రామానికి చెందిన దుమ్మిరి శేషు కుమారుడు గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సమస్యపై టిడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి దుమ్మిరి శేషు దంపతులు కుమారుడి సమస్యను విన్నవించారు. గతంలో మూడు సంవత్సరాలు వయసు గల కొడుకు కూడా కిడ్నీ సమస్యతోనే మృతి చెందాడని ఆర్థిక సమస్యలు ఉండటంతో మొదటి కొడుకును కాపాడలేకపోయామని తెలిపారు. ఆయన స్పందించి వెంటనే రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి ఫోన్లో సంప్రదించి ఆమె చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధికి లేఖల ద్వారా వినతులు అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి ఖర్చుల నిమిత్తం జమాల్ ఖాన్ 15000 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి ఖర్చుల కొరకు ఇవ్వడం జరిగింది. ఎట్టకేలకు ముఖ్యమంత్రి సహాయనిధి బాధితులకు అందడంతో బాలుడికి చికిత్స చేయించి సమస్య నుండి బయటపడ్డారు. ఈ విషయాన్ని మంగళవారం జమాల్ ఖాన్ ను కలిసి చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మూడు గ్రామాల ప్రజల దాహార్తి తీర్చిన సాపిడ్ సంస్థ



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు మండలంలోని మూడు గ్రామాలకు ప్రజల కోరిక మేరకు సాపిడ్ సంస్థ వేసకాలం సమీపించడంతో ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు బోర్వెల్ సమకూర్చారు. మండలంలోని రామన్నపాలెం, మల్లె తోట, కన్నాపురం గ్రామస్తులు తమ గ్రామాల్లో మంచినీరు లేక ఇబ్బంది పడుతున్నామని శాపిడ్ సంస్థ దృష్టికి తీసుకురాగా ఆ సంస్థ జులూ ఆర్థిక సహాయంతో బోరింగులు వేసి ప్రజలకు మంచినీరు అందించారు. తమకు బోరింగులు వేసి మంచిదే అందించిన శాపిడ్ సంస్థ గారికి ప్రత్యేక ధన్యవాదములు ఆయా గ్రామస్తులు తెలిపారు.

# జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలి

### ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులు

### మున్సిపల్ ఎన్నికలకు 11 వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్

### ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వ హించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యట్నక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఎదులాపురం మున్సిపాలిటీ సంబందించి ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించా లన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని,అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లవద్దని సూచించారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, చెక్ పోస్టులు, రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా పోలింగ్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదు మున్సిపాలిటీలలో 11 వందల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. ఎక్కడ కూడ ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు.

అడిషనల్ డీసీపీలు -04
ఏసీపీలు -08
సిఐలు - 25
ఎస్సైలు - 80
పోలీస్ సిబ్బంది -975

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీ తిరుపతి రెడ్డి, నర్సయ్య, రూరల్ డివిజన్, సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది

### బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు

### ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం : మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

### పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం, 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



### ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం

"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వే

(బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించ బోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు.

### అభివృద్ధికి పెద్ద పీట

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండి గోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# కొల్లేరుపై త్వరలోనే సుప్రీం కోర్టుకు నివేదిక

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### కేంద్ర మంత్రి, సిఈసి సభ్యులతో ఏలూరు ఎంపీ భేటీ

### సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

### నివేదిక తయారు చేసి సుప్రీం కోర్టుకు పంపుతామని హామీ ఇచ్చిన కేంద్ర పర్యావరణ మంత్రి

### ఏలూరులో కోకో క్లస్టర్ అభివృద్ధికి చర్యలు

### త్వరలోనే ఏలూరు రైతాంగానికి శుభవార్తలు



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: కొల్లేరు ఆక్వా రైతుల కష్టాలకు ముగింపు పలికే రోజు త్వరలోనే వస్తుందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. మంగళవారం ఢిల్లీ లో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను, కేంద్ర సాధికార కమిటీ (సిఈసి) సభ్యుడు సీపీ గోయల్ ను కలిసిన ఎంపీ కొల్లేరు సమస్యపై చర్చించారు. చర్చల సారాంశాన్ని వీడియో ద్వారా మీడియాకు విడుదల చేశారు. లక్షలాది ఆక్వా రైతుల, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన కొల్లేరు సమస్యపై దృష్టి పెట్టాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రికి ఇచ్చిన లేఖలో కోరినట్లు ఎంపీ తెలిపారు. ఈ సమస్యపై ఆంధ్రప్రదేశ్ ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వి. రామరాజు ఇచ్చిన వినతి పత్రాన్ని కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖకు జత చేశారు. కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ క్షేత్ర సరిహద్దుల నిర్ణయంలో సుదీర్ఘ జాప్యం జరుగుతుండటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖలో సుప్రీంకోర్టు ఆదేశాలు, అనంతరం కొల్లేరు సరస్సు ప్రాంతాన్ని కేంద్ర సాధికార కమిటీ (సిఈసి) సందర్శించిన అంశాలను ఎంపీ ప్రస్తావించారు.



అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిని మించి సిఈసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అదనపు సమాచారం కోరడం వల్ల మరిన్ని సంక్లిష్టతలు ఏర్పడటమే కాకుండా, కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ క్షేత్ర సరిహద్దుల హేతుబద్ధీకరణపై జాతీయ వన్యప్రాణి మండలి ఇచ్చిన సూచనల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఎంపీ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా సమస్య పరిష్కరించని కారణంగా స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ప్రాంతంలోని తొమ్మిది మండలాల పరిధిలో 122 గ్రామాల్లో నివసిస్తున్న దాదాపు మూడు లక్షల మంది ప్రజలు వ్యవసాయం, మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ సమస్య వల్ల వారి జీవనోపాధి ప్రభావితమవుతోందని చెబుతూ సమస్య తీవ్రతను కేంద్రం దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో, పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా, అదే సమయంలో స్థానిక ప్రజల న్యాయసమ్మత హక్కులు, జీవనోపాధి కాపాడేలా కేంద్ర ప్రభుత్వం మానవీయ దృష్టితో జోక్యం చేసుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ కి విజ్ఞప్తి చేశారు. అనంతరం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎంపీ మాట్లాడుతూ కేంద్ర మంత్రి, సీఈసీ సభ్యులు కొల్లేరు సమస్య పట్ల సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొద్ది రోజుల్లో సమాచారం సుప్రీం కోర్టు నియమించిన సాధికారిక కమిటీకి చేరుతుందని, అనంతరం నివేదిక తయారు చేసి సుప్రీం కోర్టుకు సమర్పిస్తామని వారు హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. కొల్లేరు రైతాంగానికి అనుకూలంగానే సుప్రీం కోర్టు తీర్పు వస్తుందనే అశాభావాన్ని ఎంపీ వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోనే ఎక్కువగా కోకో పంట సాగు చేస్తున్న ఏలూరు జిల్లాను కోకో హబ్ గా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశించారని, కోకో క్లస్టర్ ఏర్పాటుతో ఏలూరు జిల్లా కోకో ఉత్పత్తుల తయారీ కేంద్రంగా మారబోతోందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చర్యలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంతో జరిగేలా సమన్వయం తో పనిచేయాలని అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు. వైరా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యట్నక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వైరాలోని వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ముగిసిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. సెక్షన్ 163 బిఎన్ ఎన్ ఎస్ అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రల పరిసరాల్లో గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఏసిపి సర్వర్, సిఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.

## ఏకాంబర కుప్పం రైల్వే స్టేషన్ గేట్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి: నగిరి ఫిబ్రవరి నగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఏకాంబర కుప్పం రైల్వే స్టేషన్ గేటు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి రైల్వే అధికారులు మరియు రోడ్లు భవనాల శాఖ అధికారులతో గేటు సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు త్వరలోనే గేటు స్థలంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైల్వే మరియు రోడ్డు భవనాల శాఖ అధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మండలంలో రేణుక ఎల్లమ్మ 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగ ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 10.: సిరికొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక మాత ఎల్లమ్మ 24వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ మహిళలు బోనాలను ఎత్తుకొని ప్రధాన వీధుల నుండి ఉరేగింపుతో శ్రీ రేణుక మాత ఆలయనికి చేరుకుని అమ్మవారికి బోనలను సమర్పించారు, అనంతరం అమ్మ వారికి కళ్యాణం, నాగేల్లి వంటి పూజ కార్యక్రమలు నిర్వహించరు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొని అనంతరం అన్నదాన కార్యక్రమంలో తీర్థప్రసాదలు స్వీకరించారని ఆలయ కమిటీ వారు తెలిపడంజరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు రాజాగౌడ్, క్యాషియర్ రామగౌడ్, సభ్యులు రాజగణేష్ గౌడ్, రామస్వామి గౌడ్, సిహెచ్ పెద్ద రాజేందర్ గౌడ్, లక్ష్మీ నారయణ గౌడ్, చిన్న రాజేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్ తల్ల రాజాగౌడ్, బోల్గాం శివకుమర్ గౌడ్, హన్మగౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొని ఉత్సవాలు విజయవంతం చేశారు.

## అమెరికాకు మోకరిల్లి భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందన్ని ఉపసంహారించుకోవలి

### సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ డిమాండ్.




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 10.: సిరికొండతెలంగాణ చౌరస్తాలో మంగళవారం నాడు సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా భారత్ అమెరిక వాణిజ్య ఒప్పందలను నిరసిస్తు సిరికొండలో ట్రంప్, మోడీల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు అమెరిక తీవ్రమైన ఒత్తిల్లకు లొంగి, దాసోహం అయిన మోడీలో పాయికరంగ, గుట్టు చప్పుడు కాకుండ అమెరిక అధ్యక్షులు ట్రంప్ తో మన దేశ ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తున్న అమెరికా యుద్దానికి కాలు దువ్వుతు అన్ని దేశలపై పెత్తనానికి పాల్పడుతు తన ఆర్థిక దోపిడీ తిర్చుకుంటుంది అన్నారు. తన యుద్ధ కాంక్షను నెరవేర్చు కోవడనికి, తన ఆయుధలను అమ్ముకోవడనికి ట్రంప్ పూనుకుంటున్నరన్నారు. మౌనంగ ఉన్న మోడీ నిస్సిగ్గుగా ట్రంప్ కు బయపడి దేశ ప్రయోజనలను తాకట్టు పెట్టి అమెరికా అధ్యక్షులు ట్రంప్ తో మన దేశ ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందలు చేసుకున్నడు. అన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల దేశ ప్రయోజనలు తాకట్టు పెట్టరు అన్నారు. చేసుకున్న వాణిజ్య ఒప్పందలను పార్లమెంట్ లో చెప్పకుండ దేశ ప్రజలకు తెలుపకుండ మోడీ దాయడంలో ఆంతర్యం ఏమిటో తెలుపాలన్నరు. దేశ సర్వ బౌమధికరం, పెను ప్రమాదం అన్నరు. ఈ నూతన వాణిజ్య ఒప్పందం దేశ పురోగతికి గొడ్డలి పెట్టు అని, రైతాంగం, కార్మిక వర్గం, అశేష ప్రజనికనికి తీవ్రమైన నష్టం అని ఆయన అన్నరు. అమెరిక ఉత్పత్తులకు జీరో టారిప్ అని చెప్పడం అంటే ఇక్కడ దేశవాలి ఉత్పతులు, చిరువ్యాపారులకు నష్టం జరిగే ప్రమాదం ఉంది అన్నారు. ఇప్పటి కైన ప్రధాని మోడీ అమెరికతో చేసుకున్న వాణిజ్య ఒప్పందలను పుణం సమీక్షించుకోని, రద్దు చేసుకువలి. అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథ జిల్లా నాయకులు ఆర్.రమేష్, జి కిషన్, డివిజన్ నాయకులు ఆర్.దామెదర్, బి.బాబన్న, ఎం.లింబాద్రి, బి.కిశోర్, మండల నాయకులు ఇ.రమేష్, ఎస్.కిశోర్, జి.బాల్ రెడ్డి, జి.ఎర్రన్న ఎస్.గంగమల్లు, జి.బాబురావు, ఎల్.గోపి, జి.రాజు, వి.భూమగౌడ్, ఎస్.గంగారం, బి.సర్పంచ్, బి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్స్ రద్దుకై - ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెయ్యాలని కోరుతూ

## నగిరిలో గోడ పత్రికలు విడుదల చేసిన ఏఐటియుసి నాయకులు

నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి4 : కార్మికులనుకట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలనీ నగిరి లో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన గోడపత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య గోడ పత్రిక ఆవిష్కరణ సందర్భంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి అని అన్నారు మంగళవారం నగరిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కారు 29 కార్మిక చట్టాలు రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని దీనివల్ల కార్మిక వర్గం సమ్మె చేసే హక్కుని సంఘం పెట్టుకొని హక్కును కనీస వేతనాలను పని గంటల హక్కుని కోల్పోతుందని అందుకే ఏఐటియుసి కార్మిక వర్గం పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించిందని కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి సమ్మె జయప్రదం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుందని ఆయన అన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్కు సొంత గనులు కేటాయించాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, కొత్త ఉపాధి చట్టం (జీరామ్) రద్దు చేసి 200 రోజులు పని కల్పించి, రూ. 600 వేతనం ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ రూ. 20 వేలు, పంట రుణాలివ్వాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అంగన్వాడీ, ఆశా, మిడ్డేమీల్, వీఓఏ, ఆర్పీ, సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బిల్డింగ్, ముఠా, ఆటో, గిగ్ వర్కర్స్ మొ॥ అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్సో కూడిన సమగ్ర చట్టం చేయాలని, విద్యుత్, విత్తనాల సవరణ బిల్లులను, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, సీపీఎస్ రద్దు - పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైమ్ స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారంకై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని నగరి ప్రాంతంలో గల కార్మిక వర్గం రైతు కౌలు రైతుల వ్యవసాయ కార్మికులు మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో నగరి పట్టణ కార్యదర్శి వేలన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి గ్రీన్ అంబాసిడర్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర నాయకులు సూర్య ప్రభా ఉషారాణి నీరజ హంస ముత్తు యేసు షెరావూదీన్ మస్తాన్ సురేషు తదితరులు పాల్గొన్నరు




## ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### రాష్ట్ర స్థాయిలో జిల్లా గౌరవం పెంచేలా క్రీడాకారుల ప్రదర్శన ఉండాలి
### సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, **(నేటి శుభోదయ):** సీఎం కప్ 2025-26 రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రస్తుత సంవత్సరం కనీసం75 మెడల్స్ వచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం క్రీడా జ్యోతి వెలిగించి, ప్రారంభ సూచకంగా బెలూన్లను గాలిలో ఎగురవేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పోటీలలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 44 రకాల క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, ఇక నుంచి పోటీ మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. క్రీడాకారులు ప్రతి ఒక్కరు బలంగా విజయం సాధిస్తామని విశ్వాసంతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, మన వంతు వంద శాతం ప్రయత్నం చేయడం మన బాధ్యతని అన్నారు. క్రీడలలో గెలిచినప్పుడు పొంగి పోవడం, ఓడిపోయి నప్పుడు కృంగి పోవడం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రీడా స్ఫూర్తి కల్గి ఉండాలని, ఈ స్ఫూర్తి మనకు జీవితకాలంలో చాలా అంశాలలో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలలో 47 మెడల్స్ సాధించారని, ప్రస్తుత సంవత్సరం 75 మెడల్స్ సాధన లక్ష్యంగా క్రీడాకారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ బృందాలను పంపే విధంగా క్రీడా కోచ్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్రీడా జెండాను ఎగురవేశారు. ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారిణి చైతన్య జైని, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.





## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ ఇవ్వాలి

### కూనవరం సర్వసభ్య సమావేశంలో డిమాండ్

కూనవరం, ఫిబ్రవరి 10 (నేటి శుభోదయం): స్థానిక నూతన ఎంపీడీఓ కార్యాలయంలో పాయం రంగమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు. ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల పరిహారం మరియు స్థానిక సమస్యలపై అధికారులను నిలదీశారు.






### నిర్వాసితుల సమస్యలపై గళం

సమావేశంలో పెద్దార్కూర్ సర్పంచ్ మడకం నాగమణి మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడిని ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. పెద్దార్కూర్ గ్రామంలో అర్హులైన సుమారు 100 మందిని ప్రభుత్వ రికార్డుల్లో అనర్హులుగా చూపడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, అసైన్మెంట్ పట్టాలు ఇచ్చినప్పటికీ, లబ్ధిదారులకు ఎంత భూమి కేటాయించారో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

### అనంతరం బొగ్గా రామారావు మాట్లాడుతూ..

బొజ్జరాయిగూడెంలో అర్హులైన 6 గురు వృద్ధులకు ఇప్పటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందలేదు. గ్రామాల నుండి తరలి వెళ్లే సమయానికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ప్యాకేజీ వర్తింపజేయాలి. ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం ఉన్న 'ఫేస్ యాప్' విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే హాజరు తీసుకోవాలి.?గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు ఈ సందర్భంగా పెద్దార్కూర్ పంచాయతీలో మరమ్మత్తుకు గురైన 4 బోర్లకు తక్షణమే మెటీరియల్ మంజూరు చేయాలని కోరారు. పంద్రాజుపల్లి నుండి శ్రీరామ్ పురం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మించాలని సర్పంచ్ అభిరామ్ కోరారు. ముంపునకు గురవుతున్న భూములకు సర్వే నిర్వహించి, గతంలో మినహాయించిన 6 ఎకరాలకు భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు ?కీలకమైన ఆర్ అండ్ ఆర్ అధికారులు ఈ సమావేశానికి రాకపోవడంపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలపై సమాధానం చెప్పే వారు లేకపోతే సమావేశం నిర్వహించి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.?ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆశీర్వాదం, డిప్యూటీ ఎంపీడీఓ జగన్నాధ రావు, జడ్పీటీసీ గుజ్జా విజయ, ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



## గెలుపు బాటలో బి ఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని సునీత

### అనుభవంతో అభివృద్ధి చేస్తా మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా

వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ 12 వార్డులో పోటీ చేస్తున్న మాదినేని సునీత గెలుపు బాటలో దూసుకు పోతున్నారు. ఈ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. తనకున్న అనుభవంతో 12 వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మాది నేని సునీత ఎన్నికల ప్రచారం చేశారు. బుధవారం జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఐదో వార్డు కౌన్సిలర్ గా పనిచేసే అనుభవం ఉందని ఓటరుకు తెలిపారు అందువలన అభివృద్ధి తన ఏ జెండా అని ఆచరణ తన కర్తవ్యం అని అందువల్లనే ఎన్నికల్లో 12 వ వార్డులో తనను గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి ప్రచారానికి వెళ్లిన సునీత ఓటర్లను ఆకట్టుకునే రీతిలో ప్రచారం చేశారు మీ కుటుంబ సభ్యురాలిగా మీ ఇంటి ఆడబిడ్డగా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. గెలిపిస్తే కమ్యూనిటీ హాల్ నిర్మాణం మోడల్ లైబ్రరీ ఏర్పాటు సహా రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి విద్యుత్కరణ వీధిలైట్లు ఏర్పాటు తాగునీటి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని ప్రచారంలో వివరించారు. కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంతో ఈ వార్డు కు పాటుపడతానని కావున ఈరోజు జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

## సురక్షిత అంతర్జాల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ వారి ఐసియా ప్రాజెక్టు ద్వారా, జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసి), కేంద్ర గణనాభివృద్ధి సంస్థ (సీడాక్) ల సహకారంతో, సురక్షిత అంతర్జాల దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని జిల్లాల్లో సురక్షిత అంతర్జాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు, రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సమాచార కేంద్రం జిల్లా కేంద్రం ఆధ్వర్యంలో సురక్షిత అంతర్జాల వినియోగం మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు కలిసి అవగాహన పత్రిక (బ్రోచర్)ను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ సమాచార కేంద్రం జిల్లా అధికారులు డీఐఓ రాంప్రసాద్, ఎడిఐఓ భిక్షు వివిధ అంశాలపై విశదంగా అవగాహన కల్పించారు.

### ప్రధాన అంశాలు



సైబర్ భద్రతపై అవగాహన, దృఢమైన సంకేతపదాల (పాస్‌వర్డ్‌లు) వినియోగం. ద్విపాత్రిక ధృవీకరణ విధానం (2ఎఫ్ ఏ) ప్రాధాన్యత.సురక్షిత అంతర్జాల విహారం (వెబ్ బ్రౌజింగ్),సైబర్ నేరాల ఫిర్యాదు విధానాలు. ఆన్‌లైన్ మోసాల నివారణ, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం అరికట్టడం. వ్యక్తిగత సమాచార రక్షణ, హ్యాకింగ్, మోసపూరిత సందేశాలు (ఫిషింగ్), దుష్టసాఫ్ట్‌వేర్ (మాల్వేర్) దాడులు. కృత్రిమ మేధస్సు (ఏఐ) సురక్షిత వినియోగం. మాల్వేర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు సురక్షిత డిజిటల్ ఆచరణను అలవర్చుకోవడం అత్యవసరం అని అధికారులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని, పలు అంశాలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**– జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**

**పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 5 స్క్రీన్లు ఏర్పాటు**

**కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలకు సంబంధించి మొత్తం 117 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మున్సిపాలిటీకి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో 5 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో డిఆర్ఓ వెంట జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, టెక్నికల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## 11న ఓటు వేసేందుకు
## ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతి మంజూరు

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న 5 మున్సిపాలిటీలు (కల్లూరు, సత్తుపల్లి, మధిర, వైరా, ఏదులాపురం) పరిధిలో ఓటు హక్కు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగానికి అనుమతి మంజూరు చేయాలని జిల్లాలోని ప్రభుత్వ శాఖాధికారులకు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే సిబ్బందికి కూడా ఓటు హక్కు వినియోగం కోసం తప్పని సరిగా అనుమతి మంజూరు చేయాలని, మున్సిపాలిటీలో ఓటు హక్కు ఉన్నట్లు ప్రభుత్వ సిబ్బంది సంబంధిత శాఖాధికారులకు వివరాలు సమర్పించి అనుమతి పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాణిక్యమ్మగూడలో గ్రామ సభ నిర్వహణ

**– సమస్యల పరిష్కారానికి సర్పంచ్ హామీ**




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మగూడ గ్రామంలో ఫిబ్రవరి 10, 2026న ఉదయం 10.00 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్,వాటిని త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, తాగునీటి సరఫరా,విద్యుత్ సమస్యలు,గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని సర్పంచ్ సూచించారు.ఈ గ్రామ సభలో సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ కార్యదర్శి,పీఏసీఎస్ వైస్ చైర్మన్,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,నాయకులు,మహిళలు,యువజన సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు




ఖమ్మం, నేటి శుభోదయ ::: సత్తుపల్లిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.ఎన్నికల బందోబస్త్ విధులకు హాజరవుతున్న పోలీస్ సిబ్బంది యొక్క విధులు, విధివిధానాలు అవగాహన కార్యక్రమం సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసీపీ మాట్లాడుతూ నిష్పక్షపాత ఎన్నికలే ప్రధాన లక్ష్యంగా పోలీస్ సిబ్బందికి అప్పగించిన బాధ్యతలు ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ఫలితాలు ప్రకటించే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రశాంతమైన వాతావరణం కల్పించాలన్నారు కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీ హరి పాల్గొన్నారు.



# మెజారిటీపైనే ఉండ్రు వరలక్ష్మి ధీమా

**20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ప్రచారంలో ప్రజలను ఆకట్టుకున్న ఉండ్రు వరలక్ష్మి**

**ఆప్యాయతగా పలకరిస్తూ ముందుకు**

**ప్రతి నెల వార్డులో రచ్చబండ కార్యక్రమం**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికలలో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లయన్ ఐ కేర్ హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు సతీమణి వరలక్ష్మి తనదైన రీతిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. గడపగడపకు వెళ్ళిన వరలక్ష్మికి మహిళలు స్వాగతం పలుకుతూ హారతి అందించారు, కుల మతాలకు అతీతంగా వరలక్ష్మి విజయంలో భాగస్వాములు అవుతున్నారు. విద్యావంతురాలైన వరలక్ష్మి 20వ వార్డుకు కాంగ్రెస్ పార్టీనా తరుపున పోటీ చేయడం ఒక వరం అని వారు తెలుపు తున్నారు. సేవా కార్యక్రమాల్లో ఏ విధంగా ముందుకు వెళ్లారో వార్డు అభివృద్ధిలో కూడా అదే విధంగా ముందు ఉంటానని ఆమె తెలుపుతున్నారు.ఈ సందర్భంగా ప్రచార పర్వంలో ఉందరు వరలక్ష్మి మాట్లాడుతూ వార్డుపై వరాలు కురిపిస్తున్నారు ,ప్రతి రోడ్డుకు రెండు పక్కల డ్రైనేజీల నిర్మాణం, సీసీ కెమెరాలు ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు, ప్రతినెల సమస్యల కోసం తెలుసుకునేందుకు వార్డు రచ్చబండ కార్యక్రమం, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఏర్పాటు, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక ,విద్యుత్ లైన్ లో ఏర్పాటు ,ప్రతిరోడ్డులో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు, ప్రతి నెల వార్డులో ఉచిత వైద్య శిబిరం ,ఉచిత కంటి పరీక్షలు చేయడంతో జరుగుతుంది, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో వార్డులో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిన బాధ్యత మీదే అని ఉండ్రు వరలక్ష్మి వాటర్ లకు వరాల జల్లు కురిపించారు. ఒక్కసారిగా వరలక్ష్మి ప్రచారంలోని మాటలు తుటలలా పేలడంతో ప్రజలు ఆమె మాటలకు ఫిదా అయ్యారు.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

**సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును




వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఫిబ్రవరి 11 న బుధవారం నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లోకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాధ్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ



నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్దంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ, రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న భారత చైతన్య పార్టీ ఆధ్వర్యంలో జరిగే బి. సి. సింహ గర్జనకు తరలిరావాలి

**భారత చైతన్య పార్టీ గుడివాడ పట్టణ యూత్ కన్వీనర్ భిక్షు యాదవ్**




గుడివాడ, ఫిబ్రవరి 10 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) భారత చైతన్య పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీననాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో జరిగే బి. సి. సింహ గర్జన పోస్టర్ ను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దారం నాగరాణి ఆవిష్కరించారాని గుడివాడ పట్టణ భారత చైతన్య పార్టీ కన్వీనర్ బోయిన భిక్షు యాదవ్ అన్నారు. మంగళవారం పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నాగార్జునా యూనివర్సిటీ ఎదురుగా గల ప్రాంగణంలో భారత చైతన్య పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన బి. సి. సింహ గర్జనకు తరలివెళ్లేందుకు గుడివాడలోని యాదవ ప్రముఖులను కలవడం జరిగిందని వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 22న జరిగే బి. సి. సింహాగర్జకు జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరి పెదపారుపూడి మీదుగా పామర్రు, గన్నవరం, పెనమలూరు నియోజక వర్గాల మీదుగా విజయవాడ లోని రాఘవయ్య పార్క్ వద్ద ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహం వద్దకు చేరుకుంటామన్నారు. రంగా పూలమాలలు వేసి అక్కడ నుంచి మంగళగిరి మీదుగా నాగార్జునా యూనివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసిన బి. సి. సింహ గర్జన ప్రాంగనానికి చేరుకుంటామని చెప్పారు. సమావేశంలో పల్లపోతు రంగారావు, శివ కోటయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.




## మునిసిపల్ ఎన్నికల్లో భారీ బందోబస్తు ఏర్పాటు కు చర్యలు








ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 11వ తేదీన జరగనున్న కల్లూరు మున్సిపల్ ఎన్నికలు సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు చేబట్టిందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. ఈ ఎన్నికల బందోబస్త్ విధులకు హాజరువు తున్న పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్త్ నిర్వహణపై దిశానిర్దేశం చేశారన్నారు. ఎన్నికల్లో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడా అక్రమాలు జరగకుండా చూడాలని, ఓటర్ల నుంచి, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం పోలీసులు ఎన్నికల విధులను కఠినంగా నిర్వహించాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఏవరు కూడ ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాలని, ఎక్కడా మద్యం పంపిణీ జరగకుండా చూడాలని అన్నారు. పోలింగ్ తరువాత బ్యాలెట్ పత్రాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలించే క్రమంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, ఈ నెల 13వ తేదీన కౌంటింగ్ వుండడంతో అప్పటి వరకు బందోబస్తు వుండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అనంతరం కల్లూరు లోని పలు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ శ్రీ రామ సహాయం సురేందర్ రెడ్డిని కలిసిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ



ఖమ్మం రూరల్ , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి నివాసంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక చేసిన కార్యక్రమాలను 200 పైగా వేసిన కమిటీల వివరాలను రామాస హాయం సురేందర్ రెడ్డికి వీడియో రూపంలో చూపించారు . కేవలం ఎనిమిది నెలల కాలంలో గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలు వేయడం అనేది చిన్న విషయం కాదని ఈ కమిటీలు త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని వారి సహాయ సహకారాలు ఏమైనా కావాల్సి వస్తే తప్పకుండా అందిస్తానని రామ సహయం సురేందర్ రెడ్డి కి తెలియజేశారు. స్వాతంత్రానంతరం ఈ రాష్ట్రంలో ఈ దేశంలో మతపరమైన భావజాలం ఉండేది కాదని నాడు వ్యక్తుల మధ్య రెడ్డి వర్గం రావు వర్గం అని రెండే వర్గాలు ఉండేవని. నేడు కులాలకు మతాలకు విభజన రేఖలు గీయడం బాధాకరమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని వరంగల్ మరిపెడ బంగ్లా పాలేరు నియోజకవర్గం కోదాడ ఖమ్మం నల్గొండ డోర్నకల్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీల వారి ఫోటోలను చూసి ఆ గ్రామాల కమిటీల వారిని చూసి చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది . ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక తిరుమలా పాలెం నేలకొండపల్లి అధ్యక్షులు. సైదా సుభాని లతో మరియు బాల్య మిత్రులతో ఫోన్లో కూడా మాట్లాడి అభినందించడం జరిగింది.

## రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న పోరులో ధర్మానిదే అంతిమ విజయం

- ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి మధ్య పోరు జరుగుతున్నదని, అంతిమంగా ధర్మమే గెలుస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తదితర ప్రముఖులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు,ఈ 26 నెలల రేవంత్ రెడ్డి పాలన మధ్య ఉన్న తేడాను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు.కేసీఆర్ సుపరిపాలనను, రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలకు బాగా అర్థమైందని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, తిరుగుబాటు,యుద్ధం మొదలైందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. బీఆర్ఎస్ పట్ల ప్రజలలో రోజురోజుకూ ఆదరణ మరింత పెరుగుతున్నదని ఆయన వివరించారు.ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్న అభ్యర్థుల గుణగణాలను అంచనా వేసుకుని సేవాభావం ఉన్న మంచి వారిని ఎన్నుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలను కోరారు.కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఇంఛార్జిగా ఉన్న తనకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర నాయకులు, ప్రముఖులు,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషుల ఎంపీ వద్దిరాజు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధులకు జ్ఞాపికలు ప్రదానం చేసిన ములుగు జిల్లా అధికారులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆసియాలో అతి పెద్దదైన మేడారం మహాజాతర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ములుగు జిల్లా అధికారులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ లకు జ్ఞాపికలు ప్రదానం చేశారు.ములుగు జిల్లా అధికార యంత్రాంగం తరపున కలెక్టరేట్ సిబ్బంది ఖమ్మంలో మంగళవారం ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ మధులను మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికలు ప్రదానం చేసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సంకల్పబలమే విజయాలకు కేంద్రకం

## జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రియదర్శిని విద్యార్థినులు

ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: అభినందన సభలో ప్రశంసించిన ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్,అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ. జేఎన్టీయూహెచ్ సోమవారం విడుదల చేసిన తృతీయ సంవత్సర మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ప్రియదర్శినికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈసీఈ విభాగానికి చెందిన ఎ.శ్రీజ 9.7, యం.భార్గవి 9.7 కె.శ్రీ లక్ష్మి 9.0 జి.పి.ఏ సాధించారు సి ఎస్ ఎం విభాగానికి చెందిన యం.సాయి ప్రవీణ 8.9 ఆర్.యమున 8.7, యస్.రాజేశ్వరి 8.7 జిపిఎ; ఏఐడీ విభాగానికి చెందిన కె.తేజస్విని 8.85,యం.డి నదీరా 8.55 జీపీఏ; సాధించారు.

సి యస్ ఇ విభాగానికి చెందిన విద్యార్థినులు

కె.మైత్రి 8.85 మీ,జి.అనన్య 8.75 జీపీఏ;

లను సాధించారు. జె.యన్.టి.యు పరిధిలో గొప్ప ఫలితాలను సాధించిన విద్యార్థులను ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు



విద్యతోపాటు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలని మనకు ఉన్న అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకుంటు ప్రగతి బాట వైపు ప్రయాణిస్తూ తల్లిదండ్రులకు, సంస్థకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని చెప్పారు. . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్య విషయానికొస్తే విద్యార్థులు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడంలో అధ్యాపకులు నిరంతరం విద్యార్థులకు కావలసిన వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతో చాలామంది విశ్వవిద్యాలయ పరీక్షలలో అత్యున్నత ర్యాంకులు సాధించారని, అదేవిధంగా బహుళ జాతి కంపెనీలలో నియమింపబడ్డారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇష్టపడి చదివితే అనుకున్న గమ్యాలను చేరుకోవడం చాలా సులువుగా అవుతుందని తెలిపారు.మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగినట్లుగా నడుచుకుని నైతిక విలువలతో మంచి పౌరులుగా




బాధ్యతగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందినవివిధవిభాగాధిపతులు డి.రమేష్,డా.యం.వి.ఆర్,ఐ. నరసింహారావు, ఐ.అనిత ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తల గౌరవాన్ని కాపాడే పార్టీ టీడీపీ

## టీడీపీ జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కేపీ సారథి
## జగన్ కుటిల రాజకీయాలపై ఫైర్..
## తిరుపతి లడ్డూ కల్తీ కాలేదని నిరూపించే దమ్ము పేర్ని నానికి ఉందా..?
## నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్న సారథి

పామర్రు (నిమ్మకూరు), ఫిబ్రవరి 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) కార్యకర్తల గౌరవాన్ని కాపాడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు స్వగ్రామమైన పామర్రు మండలం



నిమ్మకూరులో జరిగిన టీడీపీ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన వేలాది మంది టీడీపీ కార్యకర్తలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. జగన్ మోహన్ రెడ్డి సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని లెక్క చేయకుండా ప్రజల్లో కార్యకర్తలు గౌరవంగా తిరగాలన్న ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని, పెట్టుబడులను అడ్డుకునే విధంగా జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అత్యంత నీచ ప్రవృత్తితో జగన్ వ్యవహరిస్తున్నాడని నిప్పులు చెరిగారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించే అవకాశం ప్రజలు ఇస్తే అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే కాకుండా వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుపతి లడ్డూని కల్తీ మయం చేసిన దుర్మార్గుడు జగన్ అని ధ్వజమెత్తారు. ఏడుకొండల వెంకన్న స్వామి సమక్షంలో మహాపాపానికి ఒడిగట్టారన్నారు. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎక్కడ క్లీన్ చిట్ ఇచ్చిందో చెప్పడానికి పేర్ని నాని సిద్ధంగా ఉన్నాడా..? అని ప్రశ్నించారు. ఈ విషయంలో పేర్ని నానితో చర్చకు తాను సిద్ధమన్నారు. మచిలీపట్నం



కోనేరుసెంటర్ వస్తాడో..? విజయవాడ బెంజ్ సర్కిల్ వస్తాడో పేర్ని నాని చెప్పాలన్నారు. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని వైసీపీ నేతలు రుజువు చేస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ మాట్లాడుతూ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాటల తూటాలు పేల్చారు. కల్తీకి కేరాఫ్ అడ్రస్ జగన్ అంటూ విమర్శించారు. ఓ పక్క సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, మరో పక్క రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం తీసుకువెళుతుంటే జగన్ మాత్రం కుటిల రాజకీయాలతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో అశాంతిని నేలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ సవితమ్మ జగన్ పై ధ్వజమెత్తారు. రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంలో కార్యకర్తలు ముందుండాలన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ నేతలు పని చేస్తున్నారన్నారు. ఈ చర్యలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేసి 2019 ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో క్లీన్ స్వీప్ చేశామో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 100% స్ట్రైక్ రేట్ సాధించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని, దీన్ని కూటమి శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. గురుమూర్తి నాయకత్వంలోని టీడీపీ జిల్లా కార్యవర్గంపై బృహత్తరమైన బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించారన్నారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంతోపాటు పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమానికి గురుమూర్తి పని చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉన్న గురుమూర్తి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలన్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన గురుమూర్తి లాంటి ధీశాలికి టీడీపీ జిల్లా పగ్గాలు అప్పగించడం హర్షనీయమన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని గురుమూర్తికి సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలోనూ ముందుండాలన్నారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ జగన్ పాలనలో వినాశనమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పురోభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. తలసరి ఆదాయం పెంచే విధంగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధ్వంస పాలన వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏ పక్క అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మరో పక్క సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ తన పార్టీ నాయకులతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను తీసుకొస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు ఒకొక్కటిగా బయపడుతుండటంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు చీకొట్టినా వైసీపీ నేతల బుద్ధి





మారడం లేదన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ జగన్ లాంటి దుర్మార్గుడిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. జగన్ కు తాను అన్నం పెడితే నాకు సున్నం పెట్టాడని విమర్శించారు. చివరిగా మాట్లాడిన ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ టీడీపీ జిల్లా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తన తండ్రి స్వగ్రామం నిమ్మకూరులో ప్రమాణస్వీకారం చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగోడు ఎక్కడ ఉంటే అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# కల్తీకి కేరాఫ్ జగన్ అంటూ నిప్పులు చెరిగిన మంత్రి సవిత

## టీడీపీ జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర, కేపీ సారథి
## జగన్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మంత్రులు

పామర్రు (నిమ్మకూరు), ఫిబ్రవరి 10 (అజయ్ నారగాని - నేటి శుభోదయ) కల్తీకి కేరఫ్ అడ్రెస్ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాటల తూటాలు పేల్చారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు స్వగ్రామమైన పామర్రు మండలం నిమ్మకూరులో జరిగిన టీడీపీ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు హాజరైన వేలాది మంది టీడీపీ కార్యకర్తలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. జగన్ పై మాటల తూటాలతో రెచ్చిపోయారు. ఓ పక్క సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, మరో పక్క రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం తీసుకువెళుతుంటే జగన్ మాత్రం కుటిల రాజకీయాలతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో అశాంతిని నేలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ సవితమ్మ జగన్ పై ధ్వజమెత్తారు. రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంలో కార్యకర్తలు ముందుండాలన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ నేతలు పని చేస్తున్నారన్నారు. ఈ చర్యలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేసి 2019 ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో క్లీన్ స్వీప్ చేశామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని, దీన్ని కూటమి శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. గురుమూర్తి నాయకత్వంలోని టీడీపీ జిల్లా కార్యవర్గంపై బృహత్తరమైన బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించారన్నారు. జగన్ కుటిల రాజకీయాలను తిప్పికొట్టడంతోపాటు పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమానికి గురుమూర్తి పని చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉన్న గురుమూర్తి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలన్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన గురుమూర్తి లాంటి ధీశాలికి టీడీపీ జిల్లా పగ్గాలు అప్పగించడం హర్షనీయమన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని గురుమూర్తికి సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలోనూ ముందుండాలన్నారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ జగన్ పాలనలో వినాశనమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పురోభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. తలసరి ఆదాయం పెంచే విధంగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధ్వంస పాలన వల్ల రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏ పక్క అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మరో పక్క సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలా





అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ తన పార్టీ నాయకులతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను తీసుకొస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు ఒకొక్కటిగా బయపడుతుండటంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు చీకొట్టినా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదన్నారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ జగన్ లాంటి దుర్మార్గుడిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. జగన్ కు తాను అన్నం పెడితే నాకు సున్నం పెట్టాడని విమర్శించారు. చివరిగా మాట్లాడిన ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ టీడీపీ జిల్లా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తన తండ్రి స్వగ్రామం నిమ్మకూరులో ప్రమాణస్వీకారం చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగోడు ఎక్కడ ఉంటే అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన సిపి సాయిచైతన్య.



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి10.:: భీంగల్ పట్టణంలో ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య మంగళవారం భీంగల్ పట్టణంలో పర్యటించారు. ప్రభుత్వ కాలేజీల్లోని పోలింగ్ బూత్ లు, కౌంటింగ్ కేంద్రం, మరియు స్ట్రాంగ్ స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించారు. బ్యాలెట్ బాక్సుల భద్రతపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎన్నికలు పగడ్బందీగా, పారదర్శకంగా, జరిగేల పగడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సిఐ, ఎస్సై, పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో చర్చి పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తా




రాజేంద్రనగర్,ఫిబ్రవరి 10(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ బస్తీలో నిర్మాణంలో ఉన్న చర్చిని కూల్చివేశారని,తమకు న్యాయం చేయాలని కోరుతూ చర్చి సభ్యులు,క్రైస్తవ పెద్దలు మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలసి వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల ప్రతినిదులు సాయిలు,రెవరెండ్ డాక్టర్ జి ఎస్ విజయ భూషణ,మాజీ కౌన్సిలర్ కె ఎస్.దయానంద్,పలుగుచెరువు మహేష్,రగడంపల్లి శ్రావణ్,అనుముల జాన్ పాల్,రెవరెండ్ పి స్వర్ణ కుమార్,రెవరెండ్ కె సుందర్ పాల్,రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్,రెవరెండ్ గిడ్యోన్,రెవరెండ్ కుమార్ నాయక్,గుంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపాలిటీ 6వార్డు బిజెపి అభ్యర్థి ఎరుకలి మహదేవ్ అధికార పార్టీ బెదిరింపులకు మృతి దానికి డీజీపీ కార్యాలయం ముట్టడి:సందీప్ ముదిరాజ్





రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డు బిజెపి అభ్యర్థి ఎరుకలి మహదేవ్ అధికార పార్టీ బెదిరింపులకు మృతి చెందారు కావున డీజీపీ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ నాయకులను అరెస్టు చేసి సైబరాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి,బండారు బాలకృష్ణ,జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,విజయ్ యాదవ్,అల్లి శివ,నాయకులు పాల్గొన్నారు.





## బోధన్ లో మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన పోలీసు కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 10 నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య బోధన్ లోని ధ్యాకం గల్లి,గ్రామచావిడి,శకర్ నగర్ లోని మధుమలాంచ హై స్కూల్,బస్తీ దవఖానాలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..పోలింగ్ బూతుల వద్ద ప్రజలు ఎవరు కూడా గుమిగూడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వృద్ధాప్యంలో ఉన్నటువంటి వారికి వీల్ చైర్స్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని, సిబ్బందినిక్కచ్చిగావిధులు నిర్వహించాలని, ఓటర్లతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మాట్లాడాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావాలిని తూచా తప్పకుండా పాటించాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బోధన్ ఏసిపి పి.శ్రీనివాస్,సిఐడి ఏసిపి రఘునాథ్,బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ,రుద్రూర్ సిఐ కృష్ణ,సిసిఆర్బి సిఐ రమేష్,బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి,ఎన్నికల పరిశీలకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## శంషాబాద్ నూతన జోనల్ కమిషనర్ కే చంద్రకళను కలిసిన దళిత దండు రాష్ట్ర కార్యదర్శి గుర్రంపల్లి ఉదయ్ కుమార్



రాజేంద్రనగర్,ఫిబ్రవరి10(నేటి శుభోదయ):హైదరాబాద్ మహానగర పాలక సంస్థ శంషాబాద్ నూతన జోనల్ కమిషనర్ కే చంద్రకళను దళిత దండు రాష్ట్ర కార్యదర్శి గుర్రంపల్లి ఉదయ్ కుమార్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం అయినది.ఈ సందర్భంగా ప్రజల కొన్ని సాధారణ సమస్యల గురించి విన్నవించడం అయినది.ప్రభుత్వ పథకాలు దళారులు రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హులైన పేదలకు అందేలా చూడగలరు.చాలీచాలని వేతనాలతో రోడ్లు మురికి కాలువలను శుభ్రం చేస్తూ జీవనం సాగించే పారిశుద్ధ్య కార్మికుల మీద నాయకులుగా చలామణి అయ్యేవారు కార్మికుల మీద ప్రయోజనం పొందుతున్నట్లయితే అలాంటి నాయకుల జోక్యం లేకుండా కార్మికులకు రావలసిన బెనిఫిట్ లు అందెలా చూడగలరు.కార్మికుల బతుకులు ఎక్కడ వేసినా గొంగలి అక్కడే అన్నట్లుంటే వారి మీద నాయకులు మాత్రం బాగా బతుకడం విచారకరం.త్వరలో జరగనున్న జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికల్లో డబ్బు మద్యం పంపిణీతో ఓటర్లను ప్రలోభాల గురి చేసే వారిపై కఠినంగా వ్యవహరించగలరని కోరుచున్నాము.గుఱ్ఱంపల్లీ శ్యామల్ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహుజన ముక్తి పార్టీ తెలంగాణ.గుఱ్ఱంపల్లీ ఉదయ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ దళిత దండు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్,అదనపు కలెక్టర్,అబ్జర్వర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 10 నేటి శుభోదయ :: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.పోలింగ్ నిర్వహణ,ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రితో సిబ్బంది తరలింపు,వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు,పోలింగ్ కేంద్రాలలో వసతులు,పోలీసు బందోబస్తు,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు,నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై




ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తి చేశామని అన్నారు.మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ అంకిత్,ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి వేర్వేరుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు.నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు,బోధన్ మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన విజయ మేరీ హైస్కూల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాగునీటి వసతి,వైద్య శిబిరం,అల్పాహారం,భోజన వసతి,షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ,ఏ.పీ.ఓ,ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు,గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా,లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి,సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని,ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నందున,ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.పోలింగ్ బూత్ లలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించవద్దని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో తాగునీరు,వీల్ చైర్ వంటి వసతులతో పాటు,ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ప్రతి పీ.ఎస్ లో ఓటర్లకు సహకరించేలా బీ.ఎల్.ఓలతో కూడిన హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా నిఘా బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయని తెలిపారు.ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు.గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5.00 గంటలు దాటిన తరువాత కూడా టోకెన్లు జారీ చేసి,ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు.ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు.ఇదిలాఉండగా,అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి భీంగల్,ఆర్మూర్ పట్టణాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి,పోలింగ్ సిబ్బందికి సూచనలు చేశారు.ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి,చెక్ లిస్టు ప్రకారం సామాగ్రి అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు.అనంతరం అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకొని ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును నిశిత పర్యవేక్షణ జరిపారు.వీరి వెంట సంబంధిత మున్సిపల్ కమిషనర్లు,అధికారులు ఉన్నారు.

## కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యం

### - ఎం పి వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారి జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధించడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమాగా చెప్పారు. కొత్తగూడెం-పాల్వంచ-సుజాతానగర్ పట్టణాలు కలిసి ఇటీవల మునిసిపల్



కార్పొరేషన్ గా అవతరించిన విషయం తెలిసిందే.ఈ ఎన్నికల్లో పార్టీకి విజయం చేకూర్చేందుకు గాను ఎంపీ రవిచంద్రను బీఆర్ఎస్ అధిష్టానం నియమించింది.దీంతో ఆయన నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి కొత్తగూడెంలో మకాం వేసి పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవ, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు




సీతామహాలక్ష్మీ తదితర నాయకుల సమన్వయం ప్రచారాన్ని ముమ్మరం చేశారు.పార్టీ శ్రేణులను ప్రోత్సహిస్తూ,మరింత ఉత్సాహపరుస్తూ కార్పొరేషన్ లోని 60 డివిజన్లను రెండుసార్లు చుట్టి ప్రచారం నిర్వహించారు.ఇతర పార్టీలతో పోల్చితే బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది.ఎంపీ రవిచంద్ర పలు డివిజన్లలో కాలినడకన ఇల్లిల్లూ తిరిగి ఓటర్లను స్వయంగా కలిసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిన అవసరాన్ని వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో జరిగిన అభివృద్ధి,అందిన సంక్షేమ ఫలాలు, కాంగ్రెస్ నాయకులు 432 హామీలిచ్చి నెరవేర్చని అంశాలను ప్రజల దృష్టికి తెచ్చారు.రాష్ట్రం నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు 8మంది చొప్పున మొత్తం 16 మంది లోకసభ సభ్యులు ఉండి కూడా నిధులు తీసుకురావడంలో ఘోరంగా విఫలమవ్వడాన్ని వద్దిరాజు ప్రజల ముందు పెట్టారు.బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించడాన్ని, పార్లమెంటులో తాను ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టినా కూడా ఆ 16 మంది మద్దతు ప్రకటించకపోవడాన్ని ప్రచారంలో ఆయన దుయ్యబట్టారు.రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే ప్రధానంగా దృష్టి సారించారని ఎంపీ రవిచంద్ర ప్రజలకు వివరించారు.పాలన చేతగాక ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, తప్పుడు కేసులు బనాయించి కేసీఆర్,ఆయన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతుండడాన్ని ఆయన ప్రజలకు విడమర్చి చెప్పారు.ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వనమా,పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ సీతామహాలక్ష్మీ తదితర నాయకుల ప్రచారానికి ఓటర్లను ఆకట్టుకుంది, ఆలోచింపజేసింది,సానుకూల స్పందన కనిపించింది.ఈ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో పార్టీ అభ్యర్థులు గెలుపొంది మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుని కార్పొరేషన్ లో గులాబీ జెండా రెపరెపలాడడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమా వ్యక్తంచేశారు.


## ఇటు విద్యలో క్రీడారంగంలో సత్తా చాటుతున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల,

### ప్రతిభకు కేరాఫ్ ఇండియన్ హెడ్స్ పాఠశాల చదరంగం టోర్నమెంట్ నిర్వహణ,

### ప్రతిభ చాటిన విద్యార్థులకు ట్రోఫీలు, బహుమతులు ప్రధానం క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చెస్ చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం,

### ఇండియన్ హైడ్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మనోహర్,

### విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి,



### చదరంగం మాస్టర్ వానరాసి జగన్ సూచన,

,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఫిబ్రవరి 10:: విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం (చెస్) టోర్నమెంట్ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసే వేదికగా నిలిచింది.పాఠశాల ఛైర్మెన్ భువనేశ్వర్ ,ద్రాక్షాయణి ,మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల మహేశ్వర్,విశ్వేశ్వర్, జగదీశ్వర్ అధ్యక్షతనతో చదరంగం టోర్నమెంట్ నిర్వహించారు ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన వహించారు.మండల విద్యా అధికారి (ఎంఈఓ) మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్--8 నుంచి అండర్--16 వయస్సు గల దాదాపు 120 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా తలపడ్డారు ప్రతి మ్యాచ్‌లో తెలివితేటలు వ్యూహాత్మక ఆలోచన ఏకాగ్రతతో ఆడుతూ చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల ఆటతీరును చూసి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. చదరంగం వంటి మేధో క్రీడలు పిల్లల్లో ఆలోచనా శక్తి నిర్ణయ సామర్థ్యం ఏకాగ్రతను పెంపొందిస్తాయని చెస్ మాస్టర్ వాన రాసి జగన్ సూచించారు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం విద్యతో పాటు క్రీడల్లోనూ పిల్లలు రాణిస్తేనే వారి భవిష్యత్ బలపడుతుంది విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం అని తెలిపారు ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తాయని అన్నారు చదరంగం క్రీడాతో ఆలోచనఆత్మక నిర్ణయాలు మేధాశక్తి పెంపొందుతుందని విద్యార్థులకు ఒత్తిడికి గురి కాకుండా చదరంగం మేలు చేస్తుందని గుర్తు చేశారు పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు విజేతలను అభినందిస్తూ పాఠశాల నిర్వాహకులు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలోనే కాక క్రీడారంగంలోనూ ప్రతిభకు కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ హెడ్స్ పాఠశాల నిలుస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్,సీ.పీ పిలుపు ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 10 నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 11న ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు.జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి మున్సిపల్ ఎన్నికల పోలింగ్,కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి 3,48,116 మంది ఓటర్లు ఉండగా,488 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.అదేవిధంగా బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డుల పరిధిలో 69,439 మంది ఓటర్లు ఉండగా 111 పోలింగ్ కేంద్రాలను,ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలో 36 వార్డులలో 63,977 ఓటర్లకు గాను 106 పోలింగ్ కేంద్రాలను,భీంగల్ మున్సిపాలిటి పరిధిలో 12 వార్డులలో 14,046 మంది ఓటర్లు ఉండగా,24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి చెక్ లిస్టు ప్రకారం అందిస్తూ,వారు సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని,బోధన్ మున్సిపాలిటీకి సంబంధించి విజయ మేరీ హైస్కూల్ లో,ఆర్మూర్ మున్సిపాలిటీకి సంబంధించి ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,భీంగల్ మున్సిపాలిటీకి సంబంధించి భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను ఏర్పాటు చేశామని అన్నారు.పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులకు తిరిగి ఇవే కేంద్రాలకు కట్టుదిట్టమైన భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి,ఈ నెల 13న ఓట్ల లెక్కింపు చేపడతామని అన్నారు.నాలుగు మున్సిపాలిటీలలో కలుపుకుని మొత్తం 714 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు.అత్యధికంగా నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో 350 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని,బోధన్ లో 162 మంది,ఆర్మూర్ లో 153 మంది,భీంగల్ లో 49 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని వెల్లడించారు.ఈ నెల 7,8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించి,పోలైన ఓట్లను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించామని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సాఫీగా ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా జిల్లాలో మొత్తం 4375 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని అన్నారు.వీరిలో 66మంది ఆర్.ఓలు,66 మంది ఏ.ఆర్.ఓలు,877 మంది పీ.ఓలు,877మంది ఏ.పీ.ఓలు,2625 మంది ఓ.పీ.ఓలు ఉన్నారని వెల్లడించారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయించామని,ఎన్నికల ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపేందుకు వీలుగా 73 మంది మైక్రో అబ్జర్వర్లను,47మంది జోనల్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు.కాగా,అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు బీ.ఎల్.ఓల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఓటరు సమాచార స్లిప్పులను అందజేయడం జరిగిందని,ఇప్పటికే 88 శాతం పంపిణీ పూర్తయ్యిందని,మిగతా వాటిని మంగళవారం సాయంత్రం వరకు పంపిణీ పూర్తి చేయిస్తామని అన్నారు.18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని చూపి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు.అయితే,పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్,ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు,ద్రవ పదార్థాలను పూర్తిగా నిషేధించడం జరిగిందని,ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తమ వెంట పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లకూడదని అన్నారు.ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత లోనికి అనుమతించేలా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేశామని తెలిపారు.11న సాయంత్రం 5.00 గంటల లోపు పోలింగ్ కేంద్రం లోపలికి చేరుకున్న ఓటర్లకు క్యూ పద్ధతిని అనుసరిస్తూ టోకెన్లు జారీ చేసి ఓటింగ్ కు అవకాశం కల్పిస్తామని అన్నారు.ఈ నెల 13న ఓట్ల లెక్కింపు జరిపి అదే రోజున ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని,16న మేయర్,డిప్యూటీ మేయర్,చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం ఉదయం 11.00 గంటలకు సంబంధిత మున్సిపాలిటీలలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.నిజామాబాద్ నగర పాలక సంస్థలో జరిగే సమావేశానికి నిజామాబాద్ ఆర్డీఓ స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారని,బోధన్,ఆర్మూర్ లలో సబ్ కలెక్టర్లు,భీంగల్ లో జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారని అన్నారు.

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ....ఎలాంటి అవాంచనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూమ్ లు,కౌంటింగ్ హాళ్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఏడుగురు ఏ.సీ.పీలు,70 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు,మరో 70 మంది సబ్ ఇన్స్పెక్టర్లు సహా 1370 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారని,ప్రత్యేకంగా మూడు ప్లాటూన్ల పోలీసు బలగాలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు.ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే స్పందించేందుకు వీలుగా స్ట్రైకింగ్ ఫోర్సు,క్విక్ రియాక్షన్ టీం బృందాలు ఏర్పాటు చేశామని,ఎస్.ఎస్.టీ,ఎఫ్.ఎస్.టీ బృందాలు గట్టి నిఘా కొనసాగిస్తున్నాయని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను ఉపేక్షించబోమని సీ.పీ స్పష్టం చేశారు.అదేవిధంగా ఎన్నికలకు ఏ దశలోనైనా సరే ఆటంకాలు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమస్యాత్మక,అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని,పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి కూడా నిశిత పర్యవేక్షణ చేస్తామని అన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే పోస్టింగ్ లు,వీడియోలను కూడా పరిశీలిస్తూ,రెచ్చగొట్టే రీతిలో,ఘర్షణలకు తావు కల్పించేలా నిబంధనలకు విరుద్ధంగా ఉండే సోషల్ మీడియా పోస్టులు చేసే వారి పైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే పాత నేరస్తులను బైండోవర్ చేశామని,67 లైసెన్సుడు తుపాకులను డిపాజిట్ చేశారని తెలిపారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.విలేకరుల సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారి విధులు ఏమిటో...?

### తుతూ మంత్రంగా తనిఖీలు - అంతా అక్రమమే

ఖమ్మం, నేటి శుభోదయ ::: బిర్యానీ హోటళ్ళపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసిన పాపాన పోలేదనే ఆరోపణలు సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఖమ్మం నగరంలో గల అనేక హోటళ్ళు, రెస్టారెంట్లు, బార్లు లలో కల్తీ జరుగుతోంది. అయినా అటువైపు కన్నెత్తి చూడటం కానీ కదా కనీసం నామ మాత్రంగా నైనా తనిఖీలు నిర్వహించక పోవడం శోచనీయం. ఖమ్మం నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారి విధులు నిర్వహిస్తున్న విషయం ఇప్పుడు ఖమ్మం నగరంలో హిట్ టాక్ గా మారింది. తుతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకోవడం షరా మామూలే. అంతా అక్రమమే జరుగుతోంది అనే ఆరోపణలు సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాల్లో హోటల్లో నిల్వ ఉంచిన మాంసంతో వంటలు తయారు చేసి వాటిని అందించడానికి ఏర్పాటు చేసిన అటువైపు కన్నెత్తి చూడటం లేదు అని చెప్పక తప్పదు. ఖమ్మం నగరంలోని బిర్యానీ హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకొన్న జాడలు కనిపించాయి అంటే లేదు అనే సమాధానం వినిపిస్తోంది. నగర వ్యాప్తంగా ఆ శాఖ అధికారులు, సిబ్బంది బృందాలు ఏర్పడి మెరుపు దాడుల్లో పాల్గొని దడదడలాడించిన జాడలు కనిపించిక పోవడం శోచనీయం. ఈ సందర్భంగా పలు హోటళ్లలో రోజుల తరబడి ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన కారణంగా పాచిపట్టిన మాంసాహారాన్ని స్వాధీనం చేసుకున్న పాపాన పోలేదు. నగరంలో పెరుగుతున్న ఆహార భద్రత అంశాలపై ఫిర్యాదుల నేపథ్యంలో ఫుడ్ కంట్రోలర్ సారథ్యంలో ఈ దాడులు చేయకపోవడం గమనార్హం. ఈ తనిఖీల్లో ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, పాత నిల్వల వినియోగం,లైసెన్సులు, నిబంధనల పాటింపు వంటి అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలనే నిబంధనలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో అనేక హోటల్లో చికెన్, మటన్, ఫిష్ నిల్వలను ఉన్న స్వాధీనం చేసుకోకపోవడం శోచనీయం. టెస్టులు నిర్వహించి కేసులు నమోదు చేసిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు చెప్పడం వరకే పరిమితం అవుతున్నారు. నిబంధనలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేసిన జాడ లేదు. ప్రజల ఆరోగ్యంతో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేయాల్సిన అధికారులు యాజమాన్యం తో కుమ్మక్కై నెల నేలా మామూళ్లు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.

## గవర్నర్‌ను ఆహ్వానించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు







అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు (బుధవారం) నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర ని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం గవర్నర్ కార్యాలయంలో భేటీ అయిన స్పీకర్, సంప్రదాయం ప్రకారం గవర్నర్‌ను అసెంబ్లీ సమావేశాలకు ఆహ్వానించారు. స్పీకర్ తో పాటు ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర కూడా గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వారు గవర్నర్‌కు వివరించారు. బుధవారం ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు.

## కొల్లాపూర్ తాలూకా తెనుగోళ్ల కమిటీ ఆధ్వర్యంలో



నేటి శుభోదయ కొల్లాపూర్ కాంసెన్సీ ఫిబ్రవరి 10 :: హైదరాబాద్ పటాన్చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ సంబంధించి నీలం కవితక్క నీలం మదన్న ఆధ్వర్యంలో ప్రజల యొక్క ఆశీర్వాదాలు నీలం కవితక్క గెలుపు నాకు ఇస్నాపూర్ ప్రజల మద్దతు ముందు ఎన్నికల ప్రచారం ముగించుకున్న తర్వాత నీలం మదన్న ని కలవడం జరిగింది అలాగే శాలువాతో సన్మానింప కార్యక్రమం జరిగినది కొల్లాపూర్ తాలూకా కమిటీ వారితో మాట్లాడడం జరిగింది ఇస్నాపూర్ మున్సిపాలిటీలో నీలం కవితక్క గెలుపు విజయం తథ్యం ఇట్టి కార్యక్రమానికి కొల్లాపూర్ తాలూకా కమిటీ అధ్యక్షులు గడ్డి కోపుల శివప్రసా ద్ మరియు కొప్పునూరు గంగపుత్ర సంఘం అధ్యక్షులు తాలూకా ఉపాధ్యక్షులు తెలుగు మధు మరియు తాలూకా కార్యదర్శిలు మారేడు దీన్నే రేనయ్య గంటరావుపల్లి దేశమోని పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో అంగరంగ వైభవంగా 4వ రోజు మల్లన్న ఉత్సవలు ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 10.: ధర్పల్లి మండలకేంద్రంలోని శివారులో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ మల్లన్న స్వామి ఆలయంలో శ్రీ మేడాలమ్మ గొల్ల కేతమ్మ సమేత మల్లన్న, ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు అంగరంగ వైభవంగ ప్రతిష్టించారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య మంగళవారం ఆలయ ప్రాంగణంలో గజస్తంభాన్ని ప్రతిష్టించించారు. ప్రతిష్టాపన అనంతరం అత్యంత ప్రతిష్టాత్మకంగ నిర్వహించే గంగమ్మ మాతకి బోనలు సమర్పణ కురుమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అలగే అమ్మవారిని విశేషంగా అలంకరించి గంగమ్మ కథ కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగమ్మ కథ పారయణం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మేళ తాళాలతో ఉర చెరువులోని నీటిని తీసుకొచ్చి ఆలయంలో ప్రతిష్టించిన విగ్రహాలకు జలభిషేకం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్నరు. బుధవారం ఆలయం వద్ద మహా యజ్ఞం, స్వామి వారి కళ్యాణం, జాతర మరియు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

## రేపే మున్సిపాలిటీ ఎన్నికలు ఓటర్ల తీర్పు ఎవరి వైపో.. ప్రచారంలో దూకుడుగా ముందుకు వెళ్లిన కాంగ్రెస్.. బల ప్రదర్శన కోసం బరిలో బిజెపి.. ప్రచారాల్లో, వ్యూహాల్లో వెనుకబడిన బీఆర్ఎస్.. ఓటు ఎవరికో.. చోటు ఎవరికో..

# రేపటి రోజు.. ఎవరో రాజు..

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 10 : మున్సిపాలిటీ ఎన్నికల ప్రకటనతో మొదలుకొని ప్రచారాల దాకా అన్ని ఘట్టాలు ముగిసిపోయాయి.. ఇక ఓటర్లు తమ తమ వార్డుల్లో ఎవరికి తీర్పులు ఇస్తారో.. ఎవరిని రాజును చేస్తారో తేలాల్సి ఉంది.. ఇందుకు రేపటి ఉదయం వేదిక కానుంది..షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో గత కొద్దిరోజులుగా పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారుగా ప్రచారాలు చేస్తూ ఆర్భాటం చేశారు. ఇప్పుడు ఓటర్ టైం వచ్చేసింది.. మరి అందరినీ ఓ కంట కనిపెట్టిన ఓటరు ఎవరిని గెలుపు గుర్రం ఎక్కిస్తాడో.. ఎవరిని తొక్కేస్తాడో.. రేపటి ఓటు చెబుతుంది. అయితే బ్యాలెట్ బాక్స్ లో నిక్షిప్తమై ఉండే దీనికి సంబంధించిన ఫలితం మాత్రం 13వ తేదీన వెలుగులోకి వస్తుంది. ఇక మున్సిపాలిటీలో గత కొద్ది రోజులుగా ఎన్నికల హడావిడి గురించి చెప్పుకుంటే..

### మున్సిపాలి 'ట్రిక్స్'

షాద్ నగర్ లో మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచే సందడి మొదలైంది. బీఫాముల కోసం ప్రతి నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి, బీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థులు పోటీకి పడ్డారు. అయితే టికెట్ కేటాయింపు తర్వాత అలిగిన వారిని బుజ్జగించడం పార్టీలకు సవాల్ గా మారింది. కానీ దానిని విజయవంతంగా పూర్తి చేసి ఎన్నికల బరిలోకి దిగారు. 147 నామినేషన్లు రాగా, చివరికి పోటీలో ఉపసంహరణ తర్వాత 95 మంది మిగిలారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తో పాటు బిజెపి, బీఎస్పీ, సిపిఎం,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, స్వతంత్ర అభ్యర్థులు ఇందులో ఉన్నారు.

### కాంగ్రెస్ జోరు..

ప్రచారాల విషయంలో గానీ, వ్యూహాల విషయంలో గాని కాంగ్రెస్ ఏ మాత్రం జోరు తగ్గకుండా ముందడుగు వేసింది. ఇందుకు ప్రధాన కారణం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అభ్యర్థుల ఎంపిక జరిగినప్పటి నుంచి వారికి సరైన దిశా నిర్దేశం చేస్తూ ప్రతి వార్డ్ గురించి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఎక్కడెక్కడ పార్టీ బలహీనంగా ఉంది తెలుసుకొని అక్కడ పరిస్థితిని సరిదిద్ది అభ్యర్థులను పోటీలోకి వచ్చేలా చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తదితరులతోపాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి విస్తృత ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రమైన కృషి చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలు తమకు ఎందుకులే అని ఊరుకోకుండా ఒక బలమైన శక్తిగా ఉండి వీరు పార్టీని నడిపించడం కాంగ్రెస్ విజయవకాశాలను భారీగా పెంచింది.

### బిజెపి బల ప్రదర్శన..

భారతీయ జనతా పార్టీ 19 స్థానాల్లో మాత్రమే తన అభ్యర్థులను నిలబెట్టింది. అయినప్పటికీ బల ప్రదర్శన విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, ఇతర అగ్ర నాయకుల వచ్చి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొన్నిచోట్ల బిజెపికి మంచి ఓట్లు పడడంతో పాటు, ఒక వార్డులో కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇస్తూ నిలబడింది. మరోవైపు ఎంఐఎం ఒకే స్థానంలో పోటీ చేస్తున్నప్పటికీ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ప్రచారానికి వచ్చి అభ్యర్థి గౌస్ గెలిపించాలని కోరడం, రోడ్ షోలో పాల్గొనడం విశేషం. ఇక మిగిలిన పార్టీల్లో ఒక్క బీఆర్ఎస్ ను మినహాయిస్తే మిగతా పార్టీ ల పాత్ర నామ మాత్రమే.



### బీఆర్ఎస్ వెనుకబాటు..

బీఆర్ఎస్ అన్ని వార్డుల్లోనూ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ వారి ప్రచారం అంతా లోలోపలే కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కొన్ని వార్డుల్లో తిరిగి ప్రచారం చేయడం మినహాయిస్తే ఎక్కడ కూడా ఈ పార్టీ హంగామా చేయలేదు. మీడియాకు కూడా పార్టీ నాయకులు, అభ్యర్థులు దూరంగా ఉన్నారు. అభ్యర్థుల వ్యక్తిగత బలంతో వచ్చే స్థానాలు తప్ప పార్టీ ప్రచారంపరంగా, వ్యూహాల పరంగా వచ్చే స్థానాలు ఈ పార్టీకి తక్కువే

# హిందూ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది..

## ఎల్లమ్మ దేవి ఆలయంలో మహిళలతో కలిసి బోనం ఎత్తుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 10 నేటి శుభోదయ : హిందూ సంప్రదాయం--సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్టలో ఉన్న శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయములో మంగళవారం నిర్వహించిన ఏకాదశ వార్షికోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.మంగళవారం ఎల్లమ్మ గుట్టలోని ఎల్లమ్మ దేవి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని అమ్మవారి ఆలయం నుండి బోనాలు తీశారు.ఈ బోనాల కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే బోనం ఎత్తుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణలు,పంచయాగ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఐక్యపరుస్తాయని



పేర్కొన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల ఎల్లమ్మ దేవికి ఎంతో ఆధ్యాత్మిక విశిష్టత ఉందని ఆయన అన్నారు.కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా భక్తుల కొంగు బంగారంగా అమ్మవారు కోరికలను నెరవేరుస్తారని ప్రజల్లో నమ్మకం ఉందన్నారు.ఎల్లమ్మ దేవి ఆశీస్సులతో నగరం సుభిక్షంగా ఉండి జిల్లా,ముఖ్యంగా అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలు ప్రసాదించి అమ్మవారు ఆశీస్సులు ఉండి ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.నిజామాబాద్ నగరంలో ఆలయాల అభివృద్ధి,సంప్రదాయ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.ఎల్లమ్మ దేవి ఆలయం భక్తుల విశ్వాస కేంద్రంగా మారిందని,ఇటువంటి వార్షికోత్సవాలు యువతకు సంస్కృతి విలువలను తెలియజేస్తాయని అన్నారు.ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆరోగ్యంగా ఉండాలని,రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని,నగర అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి మోహన్,ప్రధాన కార్యదర్శి ఉల్లేంగ నాగరాజు,బొబ్బిలి వేణు,న్యాలం రాజు,దంతుల రవి,ఉపాధ్యక్షులు పంచరెడ్డి సంతోష్,ఉప కార్యదర్శి నైయినోళ్ళ వేంకటేశం,యెండల లక్ష్మణ్,పంచరెడ్డి సాయిలు,బొబ్బిలి మనోహర్ తో పాటు మున్నూరు కాపు సంఘం సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అలాగే ఎల్లమ్మ గుట్ట,బొబ్బిలి వీధి పరిసర ప్రాంతాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక స్వాగతం పలికారు.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

- తెలంగాణకు నిధుల్లో కోత, ఇది ఫెడరలిజంపై దాడే
- సొమ్ములు మావి, గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం అని అంటున్నారు, అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు
- కేంద్రం తిరిగి తెలంగాణకు ఇచ్చింది కేంద్ర పథకాలతో కలిపి కేవలం 51 వేల కోట్లు మాత్రమే
- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ధర్మఘంట, హైదరాబాద్, నేటి శుభోదయ ::: దేశానికి అధికంగా ఆదాయం సమకూర్చుతున్న దక్షిణాది రాష్ట్రాలు నేటి కేంద్ర ఆర్థిక విధానాల వల్ల అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు. రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. "వికసిత్ భారత్" అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు.

### దేశ ఆదాయానికి దక్షిణాది వెన్నెముక

2018--19 నుంచి 2022--23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు. పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. "ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారింది" అని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు.

### తెలంగాణ గణాంకాలే సాక్ష్యం

డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే, కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. "పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ" అని మంత్రి వివరించారు.

### జీఎస్టీతో మొదలైన దెబ్బ, గ్రాంట్ల కోతతో కొనసాగింపు

జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

### ఇది ఆర్థిక సమస్య కాదు, రాజకీయ నిర్ణయం

"ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోంది" అని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్ధేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు.

### ఫెడరల్ వ్యవస్థను కాపాడాల్సిన అవసరం

ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రి స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు.

"తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బడ్జెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బడ్జెట్‌లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే "వికసిత్ భారత్" ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

## కొప్పునుర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం



నేటి శుభోదయ చిన్నంబావి మండలం ఫిబ్రవరి 10: వనపర్తి జిల్లా వైద్య అధికారులచే "మిషన్ మధుమేహ(దృష్టి) వైద్య శిబిరం" మండల ఆరోగ్య కేంద్రం డాక్టర్ వంశీకృష్ణ . డాక్టర్ హేమవర్ధన్ వైద్య బృందం కంటి (దృష్టి) పరీక్షలు నిర్వహిస్తున్నారు చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డయాబెటిస్ రెటినోపతి ఉచిత దృష్టి కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమం మిషన్ మధుమేహం లో భాగంగా వందరోజుల మధుమేహ దృష్టి వైద్య శిబిరలో క్యాంపును కొప్పునూరు గ్రామ పంచాయతీ లో నిర్వహించారు. ఈ ప్రోగ్రాంను గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి సహాయ సహకారాల మేరకు వైద్య బృందం డాక్టర్ ఖాదర్ . డాక్టర్ కేశవులు .టీం కోఆర్డినేటర్ .హెల్త్ అసిస్టెన్స్ కొండయ్య. జహంగీర్. మిషన్ మధుమేహ దృష్టి క్యాంపు నిర్వహించడం జరిగింది.వైద్య బృందం గ్రామస్తులతో మమేకమై మాట్లాడుతూ ఇలాంటి క్యాంపు చిన్నంబావి వీపనగండ్ల ఉమ్మడి మండలాల పరిసరాల గ్రామాలలో అన్ని గ్రామాలలో నిర్వహిస్తాము మధుమేహ (షుగర్ వ్యాధిగ్రస్తులకు) గ్రామాలలో కొందరు షుగర్ వ్యాధిగ్రస్తులకి వారికి మధుమేహం షుగర్ పై అవగాహన లేక టాబ్లెట్స్ సక్రమంగా తీసుకోలేక షుగర్ వ్యాధి అమితంగా పెరిగినప్పుడు కంటి చూపు మందగించి కళ్ళు కనపడకుండా శరీరంలో కొన్ని అవయవాల (షుగర్ ప్రభావం) పడి అనా ఆరోగ్య సమస్యలు ప్రారంభమవుతున్నాయి.కాబట్టి ప్రతి మూడు నెలలకు ఒకసారి మీకు అందుబాటులో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ లో కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని వైద్య బృందం తెలియజేశారు ఈరోజు కంటి దృష్టి క్యాంపులో 95 మందికి పరీక్షించి అలాగే షుగర్ పరీక్ష లు నిర్వహించారుకూడా దృష్టిలోపం ఎక్కువ ఉన్న వారిని 26 మందిని వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ కూ పంపడం జరుగుతుంది అని తెలియజేశారు. కంటి చూపు దృష్టిలోపం ఉన్నవారికి డాక్టర్ సలహా సూచనలు చెబుతూ మీరు ప్రతిరోజు తినే ఆహారంలో ఆకుకూరలను వండుకొని తినాలి అని మరియు ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయాలని వైద్య బృందం సలహా సూచనలు తెలియజేశారు. వైద్య క్యాంపులో కొప్పునూరు గ్రామ సెక్రెటరీ నాగరాజు ఏఎన్ఎం జయమ్మ .ఆశా వర్కర్స్ రాజేశ్వరి .సీత .యశోద .ఈశ్వరమ్మ. మరియు గ్రామ పెద్దలు గ్రామ మహిళలు యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య శిబిరం నీ విజయవంతం చేశారు.

## యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య



ఏన్కూర్,( నేటి శుభోదయ):: ఏన్కూరు మండల కేంద్రంలోని జంగాల బజార్ ప్రాంతంలో మంగళవారం ఉదయం యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సగ్గుర్తి రాజశేఖర్(40) తన నివాసంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంధ్య తెలిపారు.

## ఫిబ్రవరి 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



నంద్యాల,ఫిబ్రవరి 10:- పిల్లల్లో సాధారణంగా కనిపించే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, నీరసం, ఆందోళన, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలకు కడుపులో నులిపురుగులు చేరడమే ప్రధాన కారణమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫిబ్రవరి 17వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఫిబ్రవరి 17న నిర్వహించనున్న నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. రాష్ట్రీయ బాల స్వస్థా కార్యక్రమం (ఆర్బీఎస్కే)లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా 1--19 సంవత్సరాల వయసు గల పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు మింగించబడతాయని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, డిగ్రీ కళాశాలలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు, చదువుకు దూరంగా ఉన్న 6--19 సంవత్సరాల వయసు పిల్లలకు కూడా ఈ మాత్రలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రామాల్లోని ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయిన 1--5 సంవత్సరాల చిన్నారులకు మధ్యాహ్న భోజనం చేసిన అరగంట తరువాత మాత్రలు మింగించనున్నట్లు తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత మాట్లాడుతూ, మాత్రలను చప్పరించి నమిలి మింగే విధంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించారు. జిల్లాలో మొత్తం 1--19 సంవత్సరాల వయసు గల 4,38,475 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ కాంతారావు తెలిపారు. ఫిబ్రవరి 17న పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని అన్ని విద్యా సంస్థలను స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సందర్శించి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బందితో సమన్వయంతో మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు మింగించడంతో పాటు, నులిపురుగుల నిర్మూలన ప్రాముఖ్యత, మాత్రల ఉపయోగాలు, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శారదా, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి పామన్న, జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రెడ్డి, ఐసీడీఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరీ, జిల్లా ఇంటర్మీడియట్ మరియు వృత్తి విద్యాధికారి శంకర నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఉసేనయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురప్ప, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, వీరన్నతో పాటు ఇతర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 10: సిపిఐ కార్యాలయం సి ఆర్ భవన్ నందు అఖిలపక్ష రైతు సంఘా ల నాయకుల ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ కాంగ్రెస్ జై కిసాన్ అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి సిపిఐ/ ఎమ్ ఎల్ /రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి బొల్లవరం వెంకటస్వామి స్వరాజ్య ఐక్యవేదిక నాయకులు పోతుల శేఖర్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు సిపిఐ నగర సహాయ కార్యదర్శి చింతల మహేష్ కల్లూరు మండలం రైతు సంఘం కార్యదర్శి బి రాముడు పాల్గొన్నారు ఈ సందర్భంగా కె జగన్నాథం మాట్లాడుతూసమావేశ ముఖ్య ఉద్దేశం అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర ఫిబ్రవరి 7న ప్రారంభం. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దేశ వ్యాప్తంగా 40 రోజులు చేపట్టి మార్చి 19న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో ముగింపు సభ ఉంటుంది ఈ యాత్రలో కేరళ తమిళనాడు కర్ణాటక ఢిల్లీ పంజాబ్ హర్యానా రాష్ట్రాల నుంచి జాతీయ రైతు సంఘం నాయకులు ఆ యాత్రలో రావడం జరుగుతుంది ఢిల్లీలో రైతు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున సంయుక్త కిసాన్ మోర్చా 525 సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతు ఉద్యమం 13 నెలలు జరిగింది ఆ ఉద్యమంలో జాతీయ రైతు నాయకులు జల్దీర్ సింగ్ జలేవాల 130 రోజులు నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా బిజెపి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చింది మరల బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడచిన రైతు సమస్యలు అమలు చేయని కారణంగా అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టవలసి వచ్చింది ప్రధాన డిమాండ్లు వ్యవసాయ రంగానికి డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైతుల పండించిన అన్ని రకాల పంటలకుజ2o50 శాతం గిట్టుబాటు ధరలు కల్పించి ఆ ధరలను చట్టబద్ధం చేయాలని 2023 విద్యుత్ సవరణ చట్టాలను రద్దుచేసి ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని 2025 విత్తన చట్టాన్ని రద్దు చేయాలని బిజీ. రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టడం జరుగుతున్నది ఈ యాత్ర ఫిబ్రవరి 12న సాయంకాలం కర్నూలు నగరం చేరుకుంటుంది ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కర్నూలులో ఎస్టియు భవన్ నందు ఫిబ్రవరి 13న ఉదయం 10 గంటలకు రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆ సరస్సుకు పెద్ద ఎత్తున రైతు నాయకులు రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## క్యూబాకు విమానసర్వీసులు కొనసాగుతాయి
### - మెక్సికన్ ఎయిర్‌లైన్స్





మెక్సికో సిటీ : క్యూబాకు షెడ్యూల్ ప్రకారం విమాన సర్వీసులు కొనసాగుతాయని మెక్సికన్ ఎయిర్‌లైన్స్ సోమవారం ప్రకటించింది. రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిపివేయలేదని మెక్సికోలో క్యూబా రాయబారి యుజెనియో మార్టినెజ్ ఎన్రిక్వెజ్ పేర్కొన్నారు. "మెక్సికో నుండి క్యూబాకు విమాన సర్వీసులు నిలిపివేయలేదు. క్యూబాకు అనుసంధానంగా ఉన్న అన్ని విమానయాన సంస్థలు తమ విమానాలను షెడ్యూల్ ప్రకారం కొనసాగిస్తాయని ధృవీకరిస్తున్నాము" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. క్యూబా ప్రభుత్వం ఆదివారం అంతర్జాతీయ విమానయాన సంస్థలకు నోటీసు (నోటమ్) జారీ చేసిన అనంతరం ఈ పకటన వెలువడింది. యుఎస్ 'చమురు ముట్టడి' కారణంగా ఫిబ్రవరి 10 నుండి క్యూబా విమానాశ్రయాలలో విమాన ఇంధనం ఖాళీ అయిందని నోటీసులో పేర్కొంది. దీంతో నెలరోజుల పాటు మార్చి11వ తేదీవరకు దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు ప్రభావితం కానున్నాయని తెలిపింది. నోటీసుకు ప్రతిస్పందనగా, విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించడానికి అత్యవసర చర్యలను చేపట్టాయి. తన విమానం రౌండ్-ట్రిప్ సర్వీసును పూర్తి చేయడానికి తగినంత ఇంధనాన్ని తీసుకుని మెక్సికో నుండి విమానం బయలుదేరుతుందని వివా ఏరోబస్ ప్రకటించింది. హవానా నుండి మాడ్రిడ్ వెళ్లే విమానాల్లో ఇంధనం నింపుకోవడానికి డొమినికన్ రిపబ్లిక్‌లో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నట్లు స్పెయిన్‌కు చెందిన ఎయిర్ యూరోప్, ఐబీరియాలు తెలిపాయి. క్యూబాకు తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ కెనడా ప్రకటించింది.

## ఇజ్రాయిల్ అధ్యక్షుడు పర్యటనకు వ్యతిరేకంగా
# ఆస్ట్రేలియాలో నిరసన ర్యాలీలు





కాన్‌బెర్రా : ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్‌జాగ్ అధికారిక పర్యటనను ఖండిస్తూ ఆస్ట్రేలియాలో పలు నగరాల్లో వేలాది మంది సోమవారం (ఫిబ్రవరి 9) నిరసన ర్యాలీలు చేశారు. పాలస్తీనా యాక్షన్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలకు అధికారులు అనేక ఆంక్షలు విధించారు. అయినాసరే ఆంక్షల్ని అడ్డుకుని ఇజ్రాయిల్ అధ్యక్షుడి పర్యటనను ఖండిస్తూ వేలాది మంది పౌరులు ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. సిడ్నీలో పర్యటించనున్న హెర్‌జాగ్‌ని వెంటనే అరెస్టు చేయాలని, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దౌత్య ఆహ్వానాన్ని ఉపసంహరించుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ప్రధానంగా సిటీ హాల్ స్క్వేర్‌లో గుమిగూడిన నిరసకారులను చెదరగొట్టడానికి మూడు వేలమందికిపైగా అధికారులు, సిడ్నీ పోలీసులు మోహరించారు. మరోవైపు ఇజ్రాయిల్ ప్రధానికి ప్రాతినిధ్యం వహించము అనే నినాదంతో వెయ్యి మందికిపైగా విద్యావేత్తలు, సామాజిక నేతలు సంతకం చేసిన లేఖను ఆస్ట్రేలియన్ యూదు కౌన్సిల్ ప్రచురించింది. ఇజ్రాయిల్‌లో నరమేధానికి పాల్పడుతున్న యూదుల చర్యల్ని ఆస్ట్రేలియన్ యూదు కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్ అధ్యక్షుడిని అతిథిగా ఆహ్వానించడం ఆస్ట్రేలియా మానవ హక్కుల పట్ల ఉన్న నిబద్ధతను దెబ్బతీస్తుందని మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ తెలిపింది.ఒకాగా, డిసెంబర్ 14 2025న సిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన హనుక్కా కార్యక్రమంలో జరిగిన కాల్పుల్లో 15 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఆహ్వానం మేరకు ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఈ వారంలో నాలుగురోజుల పాటు ఆస్ట్రేలియాను సందర్శిస్తున్నారు.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం సమర్పించిన కాంగ్రెస్




న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు మంగళవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. తొలుత సభ మధ్యాహ్నం 2.00గంటల వరకు వాయిదా పడింది. సభ ప్రారంభమైన అనంతరం లోక్‌సభలో కాంగ్రెస్ చీఫ్ విప్ కోడికున్నిల్ సురేష్, పార్టీ విప్ మహ్మద్ జావేద్ అహ్మద్ అవిశ్వాస తీర్మానాన్ని సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్‌సింగ్‌కి అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సి) ప్రకారం.. లోక్‌సభ సభ్యుడు స్పీకర్ తొలగింపు నోటీసును సెక్రటరీ జనరల్‌కు సుమారు 14రోజుల నోటీసుతో లిఖితపూర్వకంగా అందించవచ్చు. తీర్మానాన్ని సమర్పించిన అనంతరం కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోరు మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్‌ఒపి) రాహుల్‌గాంధీని అనేక సందర్భాల్లో మాట్లాడేందుకు అనుమతించకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. అనేక ప్రతిపక్ష పార్టీలు ఈ ఆందోళనకు మద్దతు తెలిపాయని అన్నారు. ఈ రోజు మధ్యాహ్నం 1.14 గంటలకు అవిశ్వాస తీర్మానాన్ని సమర్పించామని, 94(సి) నిబంధన ప్రకారం స్పీకర్ ఓంబిర్లాను తొలగించాలని కోరుతున్నామని అన్నారు. అవిశ్వాస తీర్మానంపై 119మంది సభ్యులు సంతకాలు చేశారు. వామపక్షపార్టీలు, కాంగ్రెస్‌తో పాటు ఆర్‌జెడి, సమాజ్‌వాది పార్టీ, డిఎంకెలు నోటీసుపై సంతకం చేశారు. అయితే తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు సంతకం చేసేందుకు నిరాకరించారు.ఎల్‌ఒపి రాహుల్‌గాంధీ కూడా సంతకం చేయలేదు. ఆయనను మాట్లాడేందుకు అనుమతించకపోవడం ప్రధాన అభియోగం. బిజెపి సభ్యుడు ఇద్దరు మాజీ ప్రధానులపై వ్యక్తిగత దాడులు చేశారని, ప్రతిపక్షాలు కోరినప్పటికీ స్పీకర్ ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కూడా నోటీసులో పేర్కొన్నారు. ప్రధాని మోడీపై ఏదైనా ఊహించని చర్యకు పాల్పడే అవకాశం ఉందని తనకు కచ్చితమైన సమాచారం ఉందని స్పీకర్ సభలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. స్పీకర్ రాజ్యాంగ కార్యాలయాన్ని దుర్వినియోగం చేయడాన్ని సూచిస్తుందని నోటీసు తెలిపింది.

## ఢిల్లీలో క్షీణించిన గాలి నాణ్యతలు




న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఇటీవలే అక్కడి వాతావరణం కొంత మెరుగు పడినప్పటికీ.. మంగళవారం ఢిల్లీలో ఎక్యూఐ స్థాయిలు క్షీణించాయి. ఢిల్లీలో ఎక్యూఐ స్థాయిలు 267 వద్ద నమోదయ్యాయి. దీంతో వీటి స్థాయిల్ని 'పూర్' కేటగిరీలో వర్గీకరించినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) పేర్కొంది. కాగా, సిపిసిబి డేటా ప్రకారం ఢిల్లీలో ఆనంద్ విహార్ 317, బవానా 333 చాందినీ చౌక్ 280, ద్వారకా సెక్టార్ 8, 252, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 192, నరేలా 277, పంజాబీ బాగ్ 277, ఆర్‌కె పురం 339, రోహిణి 335గా ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయి.

# సహజ గుణం




తెలుగులో ఇటీవల అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకం 'అమ్మ డైరీలో కొన్ని పేజీలు'. దీనికంటే ముందు 'నా ఇష్టం', 'విజయానికి ఐదు మెట్లు' లాంటివి బెస్ట్ సెల్లర్స్. అత్యధిక పునర్ముద్రణలు పొందినవాటిల్లో 'మహాప్రస్థానం', 'వేయి పడగలు' లాంటివి ఉంటాయి. పోటీ పరీక్షలకు చదవాల్సి వచ్చేవో, ఉపవాచకాలుగా నిర్దేశించినవో కూడా మంచి అమ్మకాలే సాధిస్తాయి. కానీ ఇవన్నీ మినహాయింపులు మాత్రమే. సాధారణంగా తెలుగు సాహిత్యంలో బాగా అమ్ముడైన పుస్తకాలంటే వేసిన వెయ్యి కాపీలు మిగలకుండా పోయినవే! ఇప్పుడా వెయ్యీ లేకుండా ఐదొందలు, మూడొందలు, ఆఖరికి వంద కాపీలు ముద్రించుకునే అవకాశం వచ్చింది. లక్ష కాపీలు అమ్ముడుపోవడం అనేది ఏ తెలుగు రచయితైనా కనే పగటి కల మాత్రమే. నిజంగానే లక్ష కాపీలు అమ్ముడైనా ఆ రచయితను మొత్తం తెలుగు జనాభాలో ఎంతమంది చదివినట్టు? సుమారు 0.1 శాతం! ఇలాంటి లెక్కల్నే ఆంగ్ల రచయితలకు అన్వయిస్తూ, "మీ పుస్తకాన్ని ఎవరూ చదవరు. ఇది అవమానించడం కాదు. ఇది లెక్కలపరమైన వాస్తవం" అంటారు పబ్లిషర్ స్టీఫెన్ స్పార్క్స్. ఆయన ప్రకారం, ఏ రచయిత వ్యాప్తి అయినా నామమాత్రమే. అందుకే గొప్పగా రాసివుండీ ఎవరూ చదవని రచయితల గురించి 'రైటర్స్ నో వన్ రీడ్స్' పేరుతో టంబ్లర్ పేజీ నడుపుతున్నాడు విల్ షోఫీల్డ్. ఈ రచయితలు గొప్ప రచయితలయ్యింది వాళ్ల అమ్మకాల వల్ల కాదు, వాళ్లది ఎంత ఒరిజినల్ రైటింగ్ అన్నదాన్నిబట్టి! "మరిచిపోయిన, నిర్లక్ష్యానికి గురైన, వదిలివేయబడిన, మరుగున పడిన, తక్కువగా అనువదింపబడిన రచయితలను వెలుగులోకి తేవడం..." అని షోఫీల్డ్ చెప్పింది తెలుగులోనూ చాలామంది రచయితలకు వర్తిస్తుంది. 'మహా వేధ' నవల రాసిన చివుకుల పురుషోత్తంను ఎవరైనా తలుచుకుంటున్నారా? కథకుడు అల్లం శేషగిరిరావుకు.. స్థాయికి తగిన గుర్తింపు ఉందా? తొలితరం యాక్టివిస్టు--రచయిత్రి కనుపర్తి వరలక్ష్మమ్మకు ఎన్ని విగ్రహాలు పెట్టారు? దళిత ఉనికితో కాకుండా నాగప్పగారి సుందర్రాజును గుర్తుచేసుకోవడం జరుగుతోందా? 'చెంఘిజ్‌ఖాన్'ను తెలుగు నేల మీద నిలబెట్టిన తెన్నేటి సూరికి ఎవరైనా హారతులు పడుతున్నారా? గుర్తింపు ఉన్న రచయితలు అనుకునేవాళ్లకు కూడా పెద్దలెక్కల్లో ఏ గుర్తింపూ లేనట్టే! ఇక అచ్చుకే 'నోచుకొని' రచయితల సంగతి? ప్రపంచ వ్యాప్తంగా విస్మరించలేని రచయిత అయిన ఫ్రాంజ్ కాఫ్కా రచనలు అతడు బతికివుండగా పెద్దగా అచ్చుకాలేదు. ఎమిలీ డికిన్సన్ కవిత్వమూ అంతే. 'నువ్వు లేని అద్దం' నవల ద్వారా కొత్త ఆసక్తికి కారణమైన చిత్రకొండ గంగాధర్ పుస్తకాలేవీ అతడు తన నలభైల్లో ఆత్మహత్య చేసుకోవడానికి ముందు అచ్చుకాలేదు. మరి చదువుతారన్న గట్టి హామీ లేనప్పుడు కూడా రచయితలు ఎందుకు రాస్తున్నారు? వాళ్లను నడిపించే ఆ జీవలక్షణం ఏమిటి? "నా రచనకు ఆరంభ బిందువు ఎల్లప్పుడూ ఒక పక్షపాతం, ఒక అన్యాయ భావనే... నేను రాస్తాను-- ఎందుకంటే బయటపెట్టవలసిన ఏదో అబద్ధం ఉంటుంది, చూపించ వలసిన ఏదో నిజం ఉంటుంది" అంటాడు జార్జ్ ఆర్వెల్. "ప్రతి వ్యక్తి ఆత్మ తాలూకు వైశిష్ట్యాన్ని స్పష్టంగా చూపించటం నవలాకారుడి బాధ్యత అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అంటాడు హరూకీ మురకామి. "రచన నా శరీరానికి పొడిగింపు" అంటారు నటాలీ డయాజ్. "మనిషిగా ఉండే ఒక పార్శ్వాన్ని చూపించడం" కోసం రాస్తానంటాడు కజువో ఇషిగురో. కీర్తి కోసం అని విలియమ్ ఫాక్‌నర్ బోల్డుగా చెప్పేయొచ్చు; నాలుగు డబ్బుల కోసం అని ఇంకో రచయిత ఒప్పేసుకోవచ్చు. కానీ ప్రతి రచయితకూ భిన్న కారణం ఉంటుంది. అసలు ఏ కారణమూ ఉండకపోవచ్చు. 'సౌరభములేల చిమ్ము పుష్పవ్రజంబు? చంద్రికలనేల వెదజల్లు చందమామ? ఏల సలిలంబు పారు? గాడ్పేల విసరు? ఏల నా హృదయంబు ప్రేమించు నిన్ను?' అని కృష్ణశాస్త్రి అన్నట్టుగా-- రాయడం అనేది రచయిత సహజ లక్షణం. వాళ్లు రాయగలుగుతారు కాబట్టి రాస్తారు. రాయకుండా ఉండలేరు గనుక రాస్తారు. లోకం మీది ప్రేమతో దాన్ని జనానికి కానుక చేస్తారు.

# సాహసోపేతమేగానీ...



సహనం, ఓర్పు, సంయమనం, ప్రయామం, నిగ్రహం... ఎదుటివారు ఎంతగా రెచ్చ గొడుతున్నా మాట తూలకుండా ప్రశాంతంగా ఉండే స్థితిని చెప్పటానికి ఇలా బోలెడు పదాలున్నాయి. కనీసం ఆర్నెల్లుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిపోయినట్టేనని తరచు చెబుతూవచ్చారు. అందుకు మన దేశంనుంచి ఆశాజనకమైన స్పందన రానప్పుడల్లా రెచ్చిపోయి మాట్లాడారు. పాకిస్తాన్ పౌర, సైనిక అధినేతల్ని నెత్తినెక్కించుకుని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. జమ్మూ--కశ్మీర్ భౌగోళిక చిత్రపటాన్ని పాకిస్తాన్ సంబరపడేలా మార్చేశారు. ఎన్ని చేసినా మన ప్రభుత్వం మౌనంగా ఉండిపోవటం, లేదా ఆచితూచి మాట్లాడటం పనికొచ్చినట్టుంది. ఎట్టకేలకు మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి భారత--అమెరికాల మధ్య ఒక అవగాహన కుదిరిందని మొన్న శనివారం అధికారికంగా ఉమ్మడి ప్రకటన వెలువడింది. అందుకు సంబంధించిన ఒక అమరిక (ఫ్రేమ్‌వర్క్) కూడా రూపొందింది. అంతే... వెనువెంటనే 25 శాతం అదనపు సుంకాలు రద్దయ్యాయి. ఇకపై సుంకాలు 18 శాతానికి మాత్రమే పరిమితమవుతాయని అమెరికా ప్రకటించింది. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితి అలముకున్న తరుణంలో మన దేశం ఈ మాదిరి ఒప్పందానికి సంసిద్ధం కావటం ఒక సాహసోపేతమైన చర్య. అయితే 'ఇల్లలకగానే పండగ కాద'న్నట్టు ఈ ఒప్పందం వాస్తవ రూపం దాల్చేవరకూ ఒకింత ఉత్కంఠ, సంశయం తప్పవు. అటు తర్వాత కూడా దిన దిన గండం ఉండనే ఉంటుంది. అక్కడున్నది ట్రంప్ గనుకే ఈ సమస్య. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు గమనిస్తే ఇది తెలుస్తుంది. 'భారత్ ఇకపై రష్యా నుంచి చమురు కొనడం ఆపేసి, ఆ ఉత్పత్తులను అమెరికా నుంచే కొంటుందని ఆశిస్తున్నామ'ని అందులో ఉంది. భారత-- రష్యా చమురు వాణిజ్యంపై తమ నిఘా ఉంటుందని కూడా అంటున్నది. ఈ విషయంలో మన దేశం అధికారికంగా ఏమీ చెప్పలేదు. ఉమ్మడి ప్రకటనలోనూ ఆ ప్రస్తావ-నలేదు. కానీ జాతీయ ఇంధన ప్రయోజనాలే మన గీటురాయి అని గతంలో మోదీ అన్నారు. మన వ్యవసాయ, పాడి రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టే ప్రశ్నే లేదని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ చెబుతున్నారు. అలాగే అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు సుంకాలు తగ్గించబోమంటున్నారు. అయితే ఉమ్మడి ప్రకటనలో అమెరికాకు సంబంధించిన అన్ని పారిశ్రామిక సరుకులు, విస్తృతశ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపు లేదా రద్దు చేయటానికి భారత్ అంగీకరించిందని ఉంది. ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. లేనట్టయితే భారత్ వెనక్కి తగ్గిందని ట్రంప్ యాగీ చేయటంతోపాటు, అదనపు సుంకాలకు సాకుగా ఉపయోగించుకుంటారు. ప్రస్తుత భారత--అమెరికా వాణిజ్యం 13,000 కోట్ల డాలర్ల మేర ఉంది. ఇందులో అమెరికాకు మన ఎగుమతులు 8,500 కోట్ల డాలర్ల వరకూ ఉంటే, అమెరికా నుంచి దిగుమతులు 4,500 కోట్ల డాలర్ల వరకూ ఉన్నాయి. అంటే మనం 4,000 కోట్ల డాలర్ల వాణిజ్య మిగులులో ఉన్నాం. దీన్ని మార్చాలన్నదే ట్రంప్ తాపత్రయం. అందుకే వచ్చే అయిదేళ్లలో అమెరికా నుంచి 50,000 కోట్ల డాలర్ల విలువైన దిగుమతులుండేలా ఒప్పందం నిర్దేశిస్తోంది. ఇంధనం ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు,సాంకేతిక ఉత్పత్తులు, అరుదైన లోహాల వంటివి ఉంటాయంటున్నారు. అంటే ఆ దేశంనుంచి ఏటా అదనంగా వందకోట్ల డాలర్ల అదనపు ఉత్పత్తులు వస్తాయి. అప్పుడు మన వాణిజ్య మిగులు ఆవిరై, లోటులో పడుతుంది. దీన్ని ఏ విధంగా సర్దుబాటు చేస్తారు కార్మికుల అవసరం ఎక్కువుండే మన ఉత్పత్తులకు ఒప్పందం వల్ల భారీ ప్రయోజనం కలిగే అవకాశమైతే ఉంటుంది. ఆ రకంగా దేశంలో ఉపాధి అవకాశాలు మెరుగవు తాయి. ఇక జన్యుమార్పిడి ఆహారం అనారోగ్యహేతువని, ఆ విత్తనాల వల్ల దిగుబడి భారీగా వచ్చినా, అవి వాడిన పంటపొలాల్లో భవిష్యత్తులో దేశీయ విత్తనాలు మొలకెత్తే అవకాశం ఉండదని గతంలో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఆ విషయంలో సందేహాలన్నీ నివృత్తి చేయాలి. అలాగే తుది ఒప్పందం సమయానికి అవసరమైన మార్పులు, చేర్పులకు ఇరుపక్షాలూ సిద్ధపడే షరతుపైనే ఏ ఒప్పందంపైనైనా సంతకం చేయాలి.

# వన్య ప్రాణుల వలస



ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన ఇళ్ల గడప వరకూ వచ్చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అడవులను నరికివేయడం, ఖనిజాల వెలికితీత పేరుతో బడా కార్పొరేట్లకు భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ సంఘర్షణ. వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అడవి ప్రదేశం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్క. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి అందరికి తప్పనిసరి, కానీ ఇది మనందరి ఆస్తి కాదు' అంటారు గాంధీజీ. కానీ, మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ... విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. తాజాగా తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు ఆరు రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం... మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల వేగవంతమైన క్షీణతకు దారితీస్తోంది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. 'ఒక ఆకు పడిపోతే ఆ మొక్క నొప్పి పడదా?' అంటారు రామకృష్ణ పరమహంస. అలాగే, ఒక చెట్టు పడిపోయినా ప్రకృతి నొప్పి పడుతుంది. ఇప్పుడు దేశానికి కావాల్సింది సానుభూతి కాదు- అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం. 'ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడాలి' అంటారు పర్యావరణవేత్త రఘుచంద్రన్. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు... బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా... అధికారులకు తెలియజేయాలి. గ్రామాల్లో అవేర్‌నెస్ క్యాంపెయిన్లు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం...అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి.

# విరిసిన సేద్య పద్మాలు!




వ్యవసాయం, పశుపోషణ, సహకార రంగాల్లో విశేష కృషి చేసిన 9 మందికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. వీరిలో ఐదుగురు శాస్త్రవేత్తలు, ముగ్గురు రైతు శాస్త్రవేత్తలు, ఒకరు ప్రముఖ సహకార వేత్త. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ, పూసా) మాజీ సంచాలకులు డా. అశోక్ కుమార్ సింగ్ (బాస్మతి వరి రకాల అభివృద్ధి), జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, మొక్కల రకాలు రైతుల హక్కుల ప్రాధికార సంస్థల మాజీ చైర్మన్ డా. పి.ఎల్. గౌతమ్ (జీవవైవిధ్య పరిరక్షణ చట్టం, రైతుల విత్తన హక్కుల రక్షణ చట్టం రూపశిల్పి), తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్స్‌లర్ డా. కె.రామస్వామి (క్లైమేట్ ఒత్తిళ్లను తట్టుకునే వ్యవసాయ పద్ధతులపై పరిశోధన), రాజేంద్ర ప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ డా. జి.ఎల్. త్రివేది (ఈశాన్య రాష్ట్రాల్లో వ్యవసాయాభివృద్ధి), తమిళనాడు వెటర్నరీ యూనివర్సిటీ మాజీ డీన్ డా. ఎన్. పుణ్యమూర్తి (ఎత్నో--వెటర్నరీ మెడిసిన్) పద్మశ్రీకి ఎంపికయ్యారు. వీరితో పాటు రైతు శాస్త్రవేత్తలు దివంగత రఘుపత్ సింగ్ (ఉత్తరప్రదేశ్), జోగేష్ ద్యూరి (అస్సాం), శ్రీరంగ్ దేవబా లాడ్ (మహారాష్ట్ర), దివంగత సహకార వేత్త మామిడి రామారెడ్డి (తెలంగాణ) పద్మశ్రీ 2026 పురస్కారాలకు ఎంపికయ్యారు.

## మాక్స్ చట్టం రూపశిల్పి రామారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమలో సహకార సంఘాల పాత్రను బలోపేతం చేసేందుకు 50 ఏళ్లపాటు పాటుపడిన దార్శనిక సహకార నేత మామిడి రామారెడ్డి(83)కి మరణానంతరం కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేయనుంది. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన స్వగ్రామం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్పంచ్‌గా, రాజేంద్రనగర్ సమితి అధ్యక్షుడిగా పనిచేశారు. సహకార సమాఖ్య, కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్‌ల ద్వారా సహకార వ్యవస్థ పటిష్టతకు రాజకీయాలకు అతీతంగా, స్వతంత్ర సహకార వేత్తగా నిబద్ధతతో సేవలందించారు. మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ (ఎంపీసీఎస్)లను ఏర్పాటు చేశారు. పీఏసీఎస్‌లలో ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యాన్ని నిరోధించేందుకు జాతీయ స్థాయిలో ఉద్యమించి, చట్ట సవరణ సాధించారు. 1995లో మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ(మాక్స్) చట్టం రూపకల్పనలో రామారెడ్డి కీలకపాత్ర పోషించారని 5 దశాబ్దాలుగా రామారెడ్డితో కలసి నడుస్తున్న సహకార ధర్మపీఠం వ్యవస్థాపక ధర్మకర్త సంభారపు భూమయ్య 'సాక్షి సాగుబడి'తో చెప్పారు. సహకార రంగంలో పద్మశ్రీ పురస్కారాన్ని గెల్చుకున్న తొలి నేత రామారెడ్డి కావటం సంతోషదాయకమన్నారు. ముఖ్యంగా మహిళల నేతృత్వంలోని సహకార సంస్థలను, స్వయం సహాయక బృందాలను ఇతోధికంగా ప్రోత్సహించారు. వరంగల్, కరీంనగర్ ప్రాంత మహిళా సహకార డెయిరీ ఏర్పాటులో చోదక శక్తిగా నిలిచారని ఆయన తెలిపారు.

## దూరదృష్టి గల నేత: ఎన్‌డీడీబీ

సహకార సంస్థలను బలోపేతం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన దూరదృష్టి గల నాయకుడు మామిడి రామారెడ్డి పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక కావటం హర్షణీయమని జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎన్‌డీడీబీ) పేర్కొంది. సహవికాస -- సహకార అభివృద్ధి ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారతపై బలమైన దృష్టితో తెలంగాణ అంతటా గ్రామీణ జీవనోపాధి అవకాశాలను కల్పించారు. సహకార చట్టాలను రూపొందించడంలో, జాతీయ స్థాయి విధాన సంస్కరణల్లో కీలక పాత్ర పోషించారు. వేలాది మంది సభ్యుల యాజమాన్యంలోని స్వావలంబనతో కూడిన సహకార సంస్థలను ఆయన వారసత్వం విశ్వాసం, గౌరవం, స్థిరమైన గ్రామీణాభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళుతుందని ఎన్‌డీడీబీ ఆకాంక్షించింది.

## శ్రీరంగ్ దేవబా లాడ్ (మహారాష్ట్ర)

వ్యవసాయ ఆవిష్కరణలతో ప్రసిద్ధి చెందిన రైతు శాస్త్రవేత్త శ్రీరంగ్ దేవబా లాడ్ (మహారాష్ట్ర). పత్తి ఉత్పత్తిని పెంచే 'దాదా లాడ్ పద్ధతి'ని ఆయన అభివృద్ధి చేసినందుకు పద్మశ్రీ అందుకోనున్నారు. అధిక సాంద్రతలో పత్తి విత్తటం, మొక్కను 3 దశల్లో కొమ్మలు, పిలకలను కత్తిరించటం ద్వారా దిగుబడిని పెంచటం దాదా లాడ్ టెక్నిక్ ప్రత్యేకత. పత్తి పంట కాలాన్ని కుదించటం ద్వారా గులాబీ పురుగు బెడద నష్టాన్ని నివారించటం మరో ప్రయోజనం. నాగపూర్‌లోని కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ (సీఐసీఆర్) లాడ్ టెక్నిక్‌లో ప్రయోజకత్వాన్ని గుర్తించి, అధికారికంగా రైతులకు సిఫారసు చేయటం విశేషం. వర్షాధార, నీటిపారుదల సాగు పద్ధతుల్లోనూ సీఐసీఆర్ విస్తృత స్థాయిలో క్షేత్ర ప్రయోగాలు జరిపింది. ఈ టెక్నిక్ ద్వారా సగటున 48 నుంచి 76% వరకు పత్తి దిగుబడి పెరిగినట్లు రుజువైందని సీఐసీఆర్ ప్రకటించింది.

## రఘుపత్ సింగ్ (ఉత్తరప్రదేశ్)

మొరాదాబాద్ జిల్లాలోని బిలారి ప్రాంతానికి చెందిన అభ్యుదయ రైతు రఘుపత్ సింగ్‌కు మరణానంతరం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేయనున్నారు. 55 పైగా అంతరించిపోతున్న కూరగాయల వంగడాలను సంరక్షించి రైతులకు తిరిగి పరిచయం చేశారు. దాదాపు 100 కొత్త రకాలను అభివృద్ధి చేశారు.

## జోగేష్ ద్యూరి (అస్సాం)

ముగా పట్టు పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన జోగేష్ ద్యూరి పద్మశ్రీని అందుకోనున్నారు. ఆయన కృషి వేలాది గ్రామీణ కుటుంబాల ఆదాయాన్ని పెంచింది. ముగా పట్టుకు ప్రపంచ గుర్తింపు తెచ్చిపెట్టింది.

# ఏఐ రేసులో భారత్.. మూడేళ్లలో రూ.6 లక్షల కోట్లు!

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దేశాల మధ్య పోటీ వేగంగా పెరుగుతున్న వేళ.. పెట్టుబడుల పరంగా భారత్ కూడా ఈ రేసులో ముందంజలోనే ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వెల్లడించింది. 2010 నుంచి 2024 వరకు ఏఐలో అత్యధిక పెట్టుబడులు (జీడీపీలో శాతంగా లెక్కించినప్పుడు) పెట్టిన 11 దేశాల జాబితాలో భారత్‌కు 8వ స్థానం దక్కింది. మరోపక్క.. ఏఐ మనదేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా తెలిపింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి సుమారు రూ.50 లక్షల కోట్లు అదనంగా చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇటీవల దావోస్‌లో.. ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బెయిన్ అండ్ కంపెనీతో కలిసి వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఓ శ్వేత పత్రం విడుదల చేసింది. దాని ప్రకారం..




2010 నుంచి 2024 వరకు ఏఐలో పెట్టుబడుల పరంగా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, చైనా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇదే సమయంలో.. భారత్‌లో ఏఐ పెట్టుబడులు జీడీపీలో 1.2 నుంచి 1.8 శాతం వరకు ఉన్నాయి. అమెరికాలో ఇది రికార్డు స్థాయిలో 3.4 నుంచి 5.1 శాతం, సింగపూర్‌లో 3.1 నుంచి 4.6 శాతం వరకు ఉంది.

## అమెరికా, చైనా దూకుడు

2010--2024 మధ్య కాలంలో ఏఐ రంగంలో పెట్టుబడులు ఏడాదికి సగటున 33 శాతం చొప్పున పెరిగాయని శ్వేతపత్రం తెలిపింది. ఏఐ రంగం అత్యంత ఖరీదైనదనీ, భారీగా పెట్టుబడులు అవసరమైనప్పటికీ తక్షణ లాభాలపై స్పష్టత లేదని పేర్కొనడం విశేషం. కానీ, అమెరికా, చైనా ఈ రంగంలో భారీ పందాలు కాస్తున్నాయి. 2010 నుంచి ఇప్పటివరకు పెట్టిన మొత్తం ఏఐ పెట్టుబడుల్లో 65 శాతం ఈ రెండు దేశాలదే కావడమే అందుకు నిదర్శనం.

## మూడేళ్లలో రూ. 6 లక్షల కోట్లు

భారత్‌లో వచ్చే మూడేళ్లలో రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఏఐ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చనున్నాయని వరల్డ్ ఎకనమిక్ ఫోరం అంచనా వేసింది. అలాగే ఏఐకి అవసరమైన అధునాతన చిప్‌లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, హార్డ్‌వేర్ రంగంలో పెట్టుబడులు ఏటా 15 నుంచి 25 శాతం వరకు పెరిగే అవకాశముందని తెలిపింది.

## ఆర్థిక వ్యవస్థకూ ఊతం

భారత్ ఆర్థిక వ్యవస్థకు ఏఐ భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా అంచనా వేసింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి రూ.50 లక్షల కోట్లకుపైగా అదనంగా వచ్చి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీ రంగాల్లో ఏఐ వినియోగం వేగంగా పెరిగితే ఈ వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. 2050 నాటికి 160 కోట్ల జనాభాకు ఆహారం అందించాలంటే వ్యవసాయ ఉత్పత్తిని 70 శాతం వరకు పెంచాల్సి ఉంటుందని, దీనికి డిజిటల్ సాంకేతికతలు, ముఖ్యంగా ఏఐ అవసరమని పేర్కొంది. అలాగే విద్య, వైద్య రంగాల్లోనూ ఏఐ కీలకపాత్ర పోషించనుందని వివరించింది.

# భారత టెక్ రంగానికి భారీ ఊతం




భారత దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 2025లో ప్రకటించిన పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ (ఆర్‌డీఐ) పథకం 2026-27 ఆర్థిక సంవత్సరంలో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏకంగా రూ.1 లక్ష కోట్ల నిధిని సిద్ధం చేస్తోంది.

నిధుల కేటాయింపు.. పురోగతి

గత బడ్జెట్‌లో ఈ పథకం కోసం రూ.20,000 కోట్లు కేటాయించినప్పటికీ సవరించిన అంచనాల ప్రకారం కేవలం రూ.3,000 కోట్లు మాత్రమే వినియోగంలోకి వచ్చాయి. అయితే తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.20,000 కోట్లను మూలధన వ్యయం కింద కేటాయించింది. సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంకి కేటాయించిన మొత్తం రూ.28,049 కోట్లలో అధిక భాగం ఈ పథకానికే దక్కడం విశేషం.

## ఈ పథకం అమలుకు సంబంధించి కొన్ని అంశాలు..

అక్టోబర్ 11న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ పథకానికి సంబంధించిన నిబంధనలు, పాలన నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 'అనుసంధాన్' నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ కింద ప్రాథమికంగా నిధిని ఏర్పాటు చేశారు. సెకండ్ లెవల్ ఫండ్ మేనేజ్‌మెంట్(ఎస్ఎల్ఎఫ్ఎం) నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డ్ (టీడీబీ), బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బైరాక్)లు ఇప్పటికే నామినేషన్ ప్రాతిపదికన మేనేజర్లుగా నియమితులయ్యాయి.

## పథకం ప్రధాన ఉద్దేశం

ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా డీప్-టెక్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ఈ ఆర్‌డీఐ పథకం లక్ష్యం. ఈ విభాగంలోని కంపెనీలకు చాలా తక్కువ లేదా సున్నా వడ్డీతో దీర్ఘకాలిక రుణాలు అందిస్తారు. స్టార్టప్‌ల్లో నేరుగా పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంటుంది. అయితే, ఈ పథకం ద్వారా గ్రాంట్లు లేదా స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయరని గమనించాలి. ఈ పథకంలో భాగంగా నేషనల్ క్వాంటం మిషన్, సెమీకండక్టర్ ల్యాబ్ (మొహాలీ), ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0, ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ, నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ వంటివాటికి నిధులు కేటాయించనున్నారు.

## సెమీకండక్టర్ రంగానికి బూస్ట్

భారతదేశాన్ని సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం రూ.8,000 కోట్లను 'మోడిఫైడ్ ప్రోగ్రామ్ ఫర్ సెమీకండక్టర్స్' కోసం కేటాయించింది. గతేడాది ఇది రూ.7,000 కోట్లుగా ఉంది. అయితే, భారీ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఇచ్చే పీఎల్ఐ పథకానికి కేటాయింపులను రూ.8,885 కోట్ల నుంచి రూ.1,345 కోట్లకు తగ్గించడం గమనార్హం. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే 2026 నాటికి భారత టెక్, రీసెర్చ్ రంగం కొత్త పుంతలు తొక్కేందుకు సిద్ధంగా ఉందని అర్థమవుతోంది.

# భారత తుదిజట్టు ఇదే.. సిరాజ్‌పై వేటు తప్పదు!

సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్-2026 ఆరంభ మ్యాచ్‌లో టీమిండియా స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పసికూన అమెరికా పటిష్ట భారత జట్టుకు కఠిన సవాలు విసిరింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాట్ ఝులిపించడం.. బౌలర్లు రాణించడంతో టీమిండియా ఊపిరి పీల్చుకుంది.

## సూర్యకుమార్ ధనాధన్

ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో ఇషాన్ కిషన్ (20) ఫర్వాలేదనిపించగా.. అభిషేక్ శర్మ అనూహ్య రీతిలో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మిగిలిన వారిలో తిలక్ వర్మ (25) ఫర్వాలేదనిపించగా.. సూర్యకుమార్ యాదవ్ మెరుపు ఇన్నింగ్స్ (49 బంతుల్లో 84 నాటౌట్)తో జట్టును ఆదుకున్నాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది టీమిండియా. లక్ష్య ఛేదనలో భారత బౌలర్లు ముఖ్యంగా మొహమ్మద్ సిరాజ్ ఆదిలోనే వికెట్లు తీసి అమెరికాను కష్టాల్లోకి నెట్టాడు. ఓపెనర్లు ఆండ్రీస్ గౌస్ (6), సాయితేజ ముక్కామల్ల (2)ల వికెట్లను సిరాజ్ పడగొట్టగా.. కెప్టెన్ మోనాంక్ పటేల్ (0)ను అర్ష్‌దీప్ సింగ్ డకౌట్‌గా వెనక్కి పంపాడు.

## రాణించిన సిరాజ్

మొత్తంగా సిరాజ్ మూడు, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి ఒక వికెట్ పడగొట్టాడు. తద్వారా 20 ఓవర్లలో అమెరికాను 132-8 పరుగులకే పరిమితం చేసి టీమిండియా 29 పరుగుల తేడాతో గెలిచింది. ఇక రెండో మ్యాచ్‌లో గురువారం ఢిల్లీ వేదికగా నమీబియాతో టీమిండియా తలపడనుంది.

## వాషింగ్టన్ సుందర్ అందుబాటులోకి

ఈ మ్యాచ్‌కు ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అందుబాటులోకి వచ్చాడు. అయితే, అతడికి తుదిజట్టులో చోటు దక్కడం కష్టమేనని టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్ అన్నాడు. అదే విధంగా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఉండదని అభిప్రాయపడ్డాడు.

## సిరాజ్‌పై వేటు తప్పదు



కాగా హర్షిత్ రాణా గాయపడటంతో అనూహ్య రీతిలో సిరాజ్ వరల్డ్‌కప్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక అమెరికాతో మ్యాచ్‌కు ముందు బుమ్రా జ్వరంతో బాధపడిన కారణంగా ఏకంగా తుదిజట్టులోకి వచ్చే గోల్డెన్ ఛాన్స్ రాగా.. మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. అయితే, బుమ్రా తిరిగి వస్తే మాత్రం సిరాజ్‌పై వేటు తప్పదని బంగర్ అన్నాడు. నమీబియాతో మ్యాచ్ నేపథ్యంలో భారత తుదిజట్టు కూర్పు గురించి మాట్లాడుతూ.. "వాషింగ్టన్ సుందర్ పూర్తిగా కోలుకుని జట్టుతో చేరడం శుభసూచకం. అతడి నైపుణ్యాలపై టీమిండియా యాజమాన్యానికి గట్టి నమ్మకం ఉంది. టోర్నీ ఆరంభం నుంచి అందుబాటులో లేకపోయినా అతడిని జట్టులో కొనసాగించడం ఇందుకు నిదర్శనం. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వాషీకి ఆ ప్రాధాన్యం ఉంటుంది. అయితే, ఢిల్లీలో జరిగే మ్యాచ్‌లో వాషీ తుదిజట్టులోకి రాలేడు. ఇక బుమ్రా తిరిగి వస్తాడు కాబట్టి ఫామ్‌లో ఉన్న సిరాజ్‌ను పక్కనపెట్టక తప్పదు" అని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు.

ఇదిలా ఉంటే.. ఓపెనర్‌గా సంజూ శాంసన్‌ను తప్పించిన యాజమాన్యం.. అతడి స్థానంలో ఇషాన్‌ను తీసుకువచ్చింది. మున్ముందు మ్యాచ్‌లలోనూ అతడినే ఓపెనర్‌గా కొనసాగించే అవకాశం ఉంది.

## నమీబియాతో మ్యాచ్‌కు భారత తుదిజట్టు అంచనా

ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివం దూబే, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా/మొహమ్మద్ సిరాజ్.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620